నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం 9 ఏప్రిల్ 2024 పేజీలు 8
గుంటూరు పల్నాడు

# దిగ్గజాల అడ్డా..! నరసరావుపేట గడ్డ..!!



- నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గం విజేతలు
- డాక్టర్ కోడెల దరిదాపుల్లో కూడా ఎవరూ లేరు
- రాష్ట్ర రాజకీయాల్లో గుర్తింపు పొందిన నరసరావుపేట నేతలు

రాష్ట్రంలో పల్నాడు జిల్లాలోని నరసరావుపేట రాజకీయ చైతన్యానికి పెట్టింది పేరు. ఈ నియోజకవర్గంలో నుంచి గతంలో గెలుపొందిన అనేకమంది రాజకీయ రంగంలో తమ కీర్తి పతాకాన్ని ఎగురవేసి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందారు. దేశ రాజకీయాల్లో మన కీర్తిని ఆవిష్కరించిన వారిలో కాసు బ్రహ్మానంద రెడ్డి అగ్రగణుడు.. ఆయన కాంగ్రెస్ రాజకీయాల్లో కాకలు తిరిగి నేతగా ఎదిగారు. ఆ తరువాత తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించాక కోడెల శివప్రసాదరావు కాంగ్రెస్ ప్రభావానికి గండి కొట్టి నరసరావుపేట కోటపై తెదేపా జెండాను ఎగురవేశారు. కాసు , కోడెల కుటుంబం అంటే నరసరావుపేట అనే మాట ప్రజల నోట ఇప్పటికీ నానుతూ ఉంటుంది. కాసు బ్రహ్మానంద రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా దేశ రాజకీయాలను శాసించగా, కోడి శివప్రసాద్ ఐదుసార్లు నరసరావుపేట నుంచి గెలుపొంది తన కంటి సంగతో రాజకీయాలు శాసించారు. ఎన్నికల తరుణం ఇలాంటి ఉద్దండుల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది...

నరసరావుపేట మేజర్ న్యూస్

నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేకత ఉంది. ఇక్కడ నుంచి ఎంపిక కాబడిన శాసనసభ్యులు దేశ రాష్ట్ర రాజకీయాలను శాసించారు. ఈ నియోజకవర్గ మంత్రులను ముఖ్యమంత్రిలను అందించింది. నరసరావుపేట నియోజకవర్గ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు ఎన్నికైన శాసనసభ్యుల ను ఒకసారి పరిశీలిస్తే వరుసగా అయిదు సార్లు ఎన్నిక కాబడి పల్నాడు పులిగా పేరు గాంచిన డాక్టర్ కోడెల శివప్రసాదరావు చరిత్ర సృష్టించారు. 1983, 1985 , 1989, 1994, 1999 ఎన్నికల్లో వరుసగా ఐదు సార్లు డాక్టర్ కోడెల శివప్రసాదరావు గెలుపొంది నరసరావుపేట గడ్డపై తెలుగుదేశం జెండాని ఎగరవేశారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఆ రికార్డుని ఎవరు బద్దలు కొట్టలేకపోయారు. పునర్విభజనలో భాగంగా 1951లో నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ ఏర్పడింది. 1952లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కిసాన్ మజ్దూర్ ప్రజా పార్టీ తరపున పోటీ చేసిన నల్లపాటి వెంకటరామయ్య కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాసు వెంగల్ రెడ్డి పై గెలుపొందారు. 1955లో అదే నల్లపాటి వెంకటరామయ్య కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి సిపిఐ అభ్యర్థి కర్ణం రంగారావు పై గెలుపొందారు. 1962లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చాపల మడుగు రామయ్య చౌదరి స్వతంత్ర పార్టీ అభ్యర్థి కొత్తూరు వెంకటేశ్వర్లు పై గెలుపొందారు. 1967 లో మిగతా 2వ పేజీలో



## కూటమికి ఓటేస్తే పులి నోట్లో తల పెట్టినట్లే

### 12న ఏటుకూరు బైపాస్ రోడ్డులో సిద్ధం సభ ఏర్పాట్లు పరిశీలించిన.వైకాపాలినేతలు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

కూటమికి ఓటేస్తే పులి నోట్లో తల పెట్టినట్లే అని రాజ్యసభ సభ్యులు, ఉమ్మడి గుంటూరు, ఉమ్మడి కృష్ణా జిల్లాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ అయోధ్య రామిరెడ్డి, ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి, పత్తిపాడు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి బలసాని కిరణ్ వ్యాఖ్యానించారు. ఈ వాస్తవం రాష్ట్ర మిగతా 2వ పేజీలో






## చెరువుల్లో తాగునీరు నింపండి

- జిల్లా కలెక్టర్ ఆదేశం
- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- సమీక్ష నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

జిల్లాలో నాగర్జున సాగర్ కుడి కెనాల్, కృష్ణా వెస్టర్న్ డెల్టా కెనాల్ పరిధిలో ఉన్న త్రాగునీటి చెరువులను పూర్తిస్థాయిలో నింపేందుకు ఇరిగేషన్, ఆర్ డబ్ల్యుఎస్, పంచాయితీ రాజ్, రెవెన్యూ అధికారుల సమన్వయంతో పకడ్బందీ ప్రణాళికతో అవసరమైన చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా కెఎస్ జవహర్ రెడ్డికి తెలిపారు. సోమవారం వెగపూడిలోని రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కెఎస్ జవహర్ రెడ్డి మిగతా 2వ పేజీలో

# దిగ్గజాలకు అడ్డా..! నరసరావుపేట గడ్డ..!!

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ నుంచి కాసు బ్రహ్మానంద రెడ్డి పోటీ చేసి స్వతంత్ర పార్టీ అభ్యర్థి కొత్తూరు వెంకటేశ్వర్లు పై గెలుపొందారు. 1972లో కాంగ్రెస్ పార్టీ నుంచి దొండేటి కృష్ణారెడ్డి పోటీ చేసి స్వతంత్ర పార్టీ అభ్యర్థి కొత్తూరు వెంకటేశ్వర్లు పై గెలుపొందారు. 1978 లో కాసు వెంకట కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి జనతా పార్టీ అభ్యర్థి కొత్తూరు వెంకటేశ్వర్లు పై గెలుపొందారు. కొత్తూరు వెంకటేశ్వర్లు స్వతంత్ర పార్టీ నుంచి వరుసగా మూడుసార్లు, జనతా పార్టీ తరపు నుంచి ఒకసారి ఎన్నికల బరిలో నిలిచి ఓటమి చెందారు. ఆయనకు ఒక్కసారి కూడా విజయం వరించలేదు. తర్వాత 1983, 1985, 1989, 1994, 1999 శాసనసభ ఎన్నికల్లో స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు తెలుగుదేశం పార్టీ తరపున వరుసగా ఐదు సార్లు గెలుపొందారు. 2004, 2009 ఎన్నికల్లో వరుసగా కాసు వెంకటకృష్ణారెడ్డి కాంగ్రెస్ తరపున పోటీ చేసి టిడిపి అభ్యర్థి డాక్టర్ కోడెల శివప్రసాదరావు పై గెలుపొందారు. 2014లో వైసీపీ తరపున పోటీ చేసిన డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి బిజెపి అభ్యర్థి నెలబోతు వెంకటరావు పై గెలుపొందారు. 2019లో వైసీపీ నుంచి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పోటీ చేసి టిడిపి అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పై గెలుపొందారు. డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వరుసగా రెండుసార్లు గెలుపొంది 2024 ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని ఆశిస్తున్నారు. నియోజకవర్గంలో 1999 తర్వాత తెలుగుదేశం పార్టీ జెండా ఇక్కడ ఎగరలేదు.

## కూటమికి ఓటేస్తే పులి నోట్లో తల పెట్టినట్లే

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలందరికీ తెలుసునని వారు పేర్కొన్నారు. అందుకే రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని విజయాన్ని అందించి, తిరిగి వైయస్ జగన్‌ను ముఖ్యమంత్రి చేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నట్లు వారు వెల్లడించారు. ఈనెల 12వ తేదీన పత్తిపాడు నియోజకవర్గం పరిధిలోని ఏటుకూరు బైపాస్ రోడ్డు సమీపంలో గుంటూరు జిల్లాకు సంబంధించి జరుగనున్న మేమంతా సిద్ధం సభా ప్రాంగణాన్ని సోమవారం వారు పరిశీలించారు. అక్కడ చేపట్టాల్సిన ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు. అనంతరం మాట్లాడుతూ 12వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జరిగే సభలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. దీన్ని జయప్రదం చేయాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదలకు వ్యతిరేకంగా.. పెత్తందారులకు అనుకూలంగా.. వ్యవహరిస్తూ ఒక కూటమిగా మారి మూకుమ్మడిగా ముప్పేట దాడి చేస్తున్న తెలుగుదేశం, బీజేపీ, జనసేన అభ్యర్థులను ఓడించి, కులం, మతం, ప్రాంతం, పార్టీలకు అతీతంగా ఇంటింటికీ సంక్షేమాన్ని అందించిన వైసీపీ అభ్యర్థులను గెలిపించేందుకు మీరంతా సిద్ధమేనా...? అన్న జగనన్న ప్రశ్నకు, అవును.. మేమంతా సిద్ధం అన్న సమాధానం రాష్ట్రంలో ఒక నినాదమై మార్మోగుతుందని వారు వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు జరిగిన బస్సు యాత్రకు ఊళ్ళకు ఊళ్ళు తరలి రావడం... మేమంతా సిద్ధం సభలకు జన సంద్రంలా పోటెత్తడం తదితర పరిణామాలే ఈ నిజానికి ప్రత్యక్ష నిదర్శనాలని వారు వివరించారు. 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవంతో 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పరిపాలించిన చంద్రబాబు ఏనాడూ కూడా ప్రజలకు మంచి చేయాలని కానీ.. అవినీతి, వివక్షకు తావు లేని అంతరాలు ఎరుగని అందమైన సమాజాన్ని నిర్మించాలని కానీ.. ఏ కోశానా ఆలోచన చేయలేదని వారు ఆరోపించారు. అదే వైయస్ జగన్ తాను ముఖ్యమంత్రిగా పాలనా పగ్గాలు చేపట్టిన నాటి నుంచే అన్ని వర్గాలకు అర్హతే ప్రామాణికంగా మంచి చేయాలన్న ఏకైక తలంపుతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గడిచిన 58 నెలల్లో అన్నిరంగాల్లోనూ అగ్రగామిగా ముందున్నట్లు వారు వివరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక రంగం ఇలా అన్నిరంగాల్లోనూ ఆయన చేపట్టిన విప్లవాత్మక సంస్కరణల ఫలితం రాష్ట్ర అభివృద్ధి సూచికలను నిర్దేశిస్తున్నాయన్నారు. నీతి అయోగ్ విశ్లేషణ, కేంద్ర నివేదికలు, జీడీపీ ఇలా ఎందులో చూసినా, గతంలో 17 నుంచి 18 స్థానాల్లో ఉండే రేటింగ్ ఇప్పుడు 4, 5 స్థానాలకు వచ్చిందన్నారు. రాష్ట్రంలోని సామాన్య, మధ్యతరగతి వర్గాల అభివృద్ధికి ఫోకస్డ్‌గా ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు, ప్రజల కొనుగోలు శక్తి పెరుగుదల ఇవన్నీ ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేకుండానే రాష్ట్ర పురోగతి సూచికలను తెలియజేస్తున్నట్లు వారు ప్రకటించారు. ఇక అన్నింటికీ మించి తన మానస పుత్రికగా.. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించిన సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థతో ఏకంగా పరిపాలన ప్రజల ఇంటి ముంగిటకే చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు మాత్రమే దక్కుతుందని వారు తెలిపారు. ఈ వ్యవస్థ ద్వారా ప్రజలకు మేలు జరగడం మొదటి నుంచి ఇష్టం లేని చంద్రబాబు తన వందిమాగధులతో వాలంటీర్ల పనికి ఆటంకం సృష్టించిన వైనంపై ప్రజలంతా మండిపడుతున్నట్లు వారు చెప్పారు. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా పెల్లుబుకుతున్న ప్రజల ఆగ్రహావేశాలే అందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చని వారు పేర్కొన్నారు. దీన్ని బట్టే రాష్ట్ర ప్రజానీకం కూటమిని కట్టకట్టి బంగాళాఖాతంలో విసిరేసేందుకు సిద్ధంగా ఉన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నట్లు వారు వెల్లడించారు. వీరితో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, మిర్చియార్డు డైరెక్టర్ ఇంద్ర తదితరులు ఉన్నారు.

# మత విశ్వాసానికి ప్రతీక రంజాన్

- ఇఫ్తార్ ధావత్‌లో డాక్టర్ పెమ్మసాని
- రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన తెదేపా నేతలు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

'ముందుగా అందరికీ రంజాన్ శుభాకాంక్షలు. ఖురాన్ ఆవిర్భవించిన ఈ పవిత్ర మాసాన్ని రంజాన్ గా ప్రవక్త ఆదేశానుసారం కఠిన ఉపవాస దీక్షలను అవలంబించడం ముస్లింల గొప్పతనం.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు అన్నారు. స్థానిక పొన్నూరు రోడ్ లోని బి కన్వెన్షన్ హాల్లో సోమవారం సాయంత్రం జరిగిన గుంటూరు నియోజకవర్గ ముస్లిం సోదరుల ఇఫ్తార్ ధావత్ కార్యక్రమానికి ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా డాక్టర్ పెమ్మసాని



పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి రోజా విరమణ, నమాజ్, ధువా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ పవిత్ర ఖురాన్ ఆవిర్భవించిన ఈ మాసంలో ఖురాన్ గురించి తాను మూడు విషయాలు తెలుసుకున్నానన్నారు. అవి ఓర్పు – సహనం, దానగుణం, కులమతాలకు అతీతంగా సహపంక్తి భోజనాలు చేయడం అని వివరించారు. అనంతరం గుంటూరు తూర్పు నియోజకవర్గ టిడిపి అసెంబ్లీ అభ్యర్థి మహమ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ టిడిపి హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలను మైనారిటీలకు చంద్రబాబు నాయుడు అందించారని, టిడిపి నాయకత్వంలో ముస్లింలకు భద్రత ఉందని తెలిపారు. దుల్హన్, రంజాన్ తోఫా వంటి అనేక కార్యక్రమాలతో ముస్లింలకు అండగా నిలబడిన టిడిపిని రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

# సమాజ సేవకు అంకితమైన మెగా కుటుంబం

- జాతీయ ఉత్తమ నటుడుగా అల్లు అర్జున్ విజయం
- తెలుగువారందరికి గర్వకారణం
- గుంటూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

తెలుగు సినిమా కీర్తిని, ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మెగా కుటుంబం సమాజ సేవలోనూ అందరికి ఆదర్శంగా నిలుస్తుందని గుంటూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. సోమవారం స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ సినీ జగత్తులో మెగా ఫ్యామిలీది సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ చరిత్ర అంటూ కొనియాడారు. సినీ పరిశ్రమలో రికార్డులు సృష్టించటం ఆ



రికార్డులను తిరగరాయటంలోనూ మెగా ఫ్యామిలీది పెద్ద రికార్డ్ అన్నారు. అల్లు అర్జున్ అనతి కాలంలోనే దేశం గర్వించే స్థాయికి చేరుకున్నాడన్నారు. పుష్ప సినిమాలోని నటనకు జాతీయ ఉత్తమ నటుడుగా అల్లు అర్జున్ అవార్డ్ అందుకోవడం తెలుగువారిగా ప్రతీ ఒక్కరికీ గర్వకారణం అంటూ ప్రశంసలు గుప్పించారు. అత్యున్నత స్థాయి విజయాలు సాధిస్తూ కూడా గర్వాన్ని కించిత్ కూడా తలకెక్కించుకోని అల్లు అర్జున్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి నసీర్ అహ్మద్, జనసేన నగర అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్, టీడీపీ నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, భరత్ రెడ్డి, షర్ఫుద్దీన్, సోమి ఉదయ్, నాజర్ వలి, స్వామి, అబ్దుల్ కలాం, షేక్ శుభాని, మల్లీశ్వరి, గడదాసు అరుణ, మాదాసు శేఖర్, ఏడుకొండలు, జడ సురేష్, రజాక్, జగన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు

## తాగునీటి చెరువులో నింపండి

(మొదటి పేజీ తరువాయి)

తాగునీరు, ఉపాధి హామీ పనులు, విద్యుత్ సరఫరా పరిస్థితులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ త్రాగునీటి అవసరాల కోసం నాగార్జున సాగర్ కుడి కెనాల్ కు, కృష్ణా వెస్ట్రన్ డెల్టా కెనాల్ కు విడుదల చేసిన నీటిని సక్రమంగా త్రాగునీరు చెరువులు నింపేందుకు గ్రామ, మండల, రెవెన్యూ డివిజన్, జిల్లా స్థాయిలో నిరంతరం పర్యవేక్షించటం జరుగుతుందన్నారు. గ్రామ స్థాయిలో గ్రామ రెవెన్యూ అధికారి, పంచాయితీ సెక్రటరీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, లస్కర్లు కెనాల్ లో సరఫరా అవుతున్న నీటి ద్వారా గ్రామాల్లో త్రాగునీరు చెరువులు నింపే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించటం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో తహశీల్దారు, ఆర్ డబ్ల్యుఎస్ ఇంజనీరు, ఎస్ హెచ్ ఓ పర్యవేక్షిస్తారన్నారు. రెవెన్యూ డివిజన్ స్థాయిలో తెనాలి సబ్ కలెక్టర్, గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి నీటి సరఫరా, చెరువులు నింపే ప్రక్రియపై పర్యవేక్షిస్తూ ప్రతిరోజు నివేదికలు అందించటం జరుగుతుందన్నారు. ఇరిగేషన్, ఆర్ డబ్ల్యుఎస్ ఇంజనీర్లు వారి సిబ్బంది కెనాల్ లో నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించటం జరుగుతుందన్నారు. త్రాగునీటి చెరువులు నింపే ప్రక్రియ పూర్తి అయ్యేవరకు సంబంధిత శాఖల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పనిచేయాలని టెలికాన్ఫరెన్స్ ద్వారా ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేయటం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డి కి వివరించారు. సమావేశంలో ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ సురేష్, ఇరిగేషన్ ఎస్ఈ ఉమామహేశ్వరరావు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ శ్రీనివాస్, డ్వామా పీడీ పద్మావతి, డీపీఓ శ్రీదేవి, భూగర్భ జలవనరుల శాఖ ఉపసంచాలకులు వందనం, గుంటూరు నగరపాలక సంస్థ ఎస్ఈ శ్యాం సుందర్, సీపీఓ శేషశ్రీ, మున్సిపల్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి అవకాశాలు రావాలంటే చంద్రబాబుతోనే సాధ్యం

పాడపాటి తేజస్వి, గల్లా మాధవి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



యువతకు ఉపాధి అవకాశాలు రావాలంటే చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని తెలుగు ప్రొఫెషనల్ వింగ్ రాష్ట్ర అధ్యక్షురాలు పాడపాటి తేజస్వి, పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి పేర్కొన్నారు. గుంటూరులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సోమవారం ఫస్ట్ టైం ఓటర్స్ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోసపూరిత మాయ మాటలతో యువతను మోసం చేసి అధికారం చేపట్టిన జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో యువతకు ఉపాధి కల్పించలేదన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయలేదని తెలిపారు. రాష్ట్రానికి ఎటువంటి పరిశ్రమలు తీసుకురాకుండా, జే-ట్యాక్స్ పేరుతో రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలను ఇతర రాష్ట్రాలకు తరలిపోయేలా చేసాడని విమర్శించారు. అధికారం చేపట్టిన వెంటనే నిరుద్యోగులకు 5 లక్షల ఉద్యోగాలు కల్పి స్తానని హామీలు ఇచ్చి, ఫిష్ మార్కెట్లు, మటన్ షాపులో, బ్రాందీ షాపుల్లో ఉద్యోగాలంటూ యువత భవిష్యత్తును నాశనం చేశాడన్నారు. రాబోయే ఎన్నికల తరువాత టీడీపీ, జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని, తమ ప్రభుత్వ పాలనలో నిరుద్యోగులకు అవసరమైన ఉద్యోగ కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో యువతీ యువకులు ప్రతీఒక్కరూ మై ఫస్ట్ ఓట్ ఫర్ చంద్రబాబు నినాదంతో సంసిద్ధం కావాలని కోరారు.

# రసవత్తరంగా మారిన పొన్నూరు నియోజకవర్గ రాజకీయం





పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు నియోజకవర్గంలో రాజకీయాలు రోజురోజుకు వేడెక్కుతున్నాయి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతిపక్ష టిడిపి పార్టీ అధికార వైసీపీ పార్టీకి అగ్ని పరీక్ష పెట్టబోతోంది .తెలుగుదేశం.టిడిపి పార్టీకి కంచుకోటగా ఉంటూ వస్తున్న ఈ నియోజకవర్గంలో 2019 ఎన్నికలలో వైసిపి పార్టీ కైవసం చేసుకుంది. వైసీపీ పార్టీలో ఏర్పడిన వర్గాల వల్ల మళ్లీ టిడిపి కైవసం చేసుకోవడానికి ప్రతిపక్ష టిడిపి నేత ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ జనసేన బిజెపి పొత్తులో భాగంగా నియోజకవర్గంలో నాయకులతో సమన్వయంతో ముందుకు దూసుకు వెళుతుంటే వైసిపి పార్టీలోని నాయకుల సమన్వయ లోపం వల్ల ఈసారి పొన్నూరు నియోజకవర్గంలో వైసిపి పార్టీ అధికారం కైవసం చేసుకోవడం సవాలుగా మారడం ఖాయం అనిపిస్తుంది. గుంటూరు లోక్ సభ పరిధిలోకి వచ్చే పొన్నూరు నియోజకవర్గంలో 2,27,727 మంది ఓటర్లు ఉన్నారు. ఎస్సీ ఎస్టీ కాపు బీసీ మైనార్టీ సామాజిక వర్గం ఓట్ బ్యాంకుకు అధిక సంఖ్యలో ఉంటుంది. నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు 15 సార్లు ఎన్నికలు జరగక అత్యధికంగా ఏడుసార్లు టిడిపి ఈ నియోజకవర్గాన్ని గెలుచుకుంది. కాంగ్రెస్ మూడుసార్లు ఇక్కడ విజయం సాధించింది. సిపిఐ కాంగ్రెస్ కృషి కార్ లోక్ పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒకసారి చొప్పున ఈ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. స్వతం స్వతంత్ర అభ్యర్థి ఒకసారి గెలిచాక ఇక్కడ 1983లో తెలుగుదేశం ఆవిర్భవించిన తరువాత రెండు సార్లు మాత్రమే ఓడిపోయిందంటే పొన్నూరులో ఆ పార్టీ ఎంత బలంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు 1983 1985 ఎన్నికల్లో టిడిపి తరపున ధూళిపాళ్ల వీరయ్య చౌదరి విజయం సాధించారు 1989లో కాంగ్రెస్ తరపున చిట్టినేని వెంకటరావు గెలిచారు 1994 నుంచి 2019 వరకు ఓటమి అనేది తెలియకుండా పొన్నూరు నియోజకవర్గ స్థానంలో ధూళిపాల నరేంద్ర కుమార్ వరుసగా ఐదుసార్లు విజయభేరి మోగించారు నియోజకవర్గాన్ని కంచుకోటగా మార్చారు 2019లో మాత్రం ఈ కోటను బద్దలు కొట్టి వైసిపి తొలిసారి అభ్యర్థిగా పోటీలో దిగిన కిలారి వెంకట రోశయ్య పొన్నూరు నియోజకవర్గంలో వైసిపి జెండా ఎగరవేశారు. తదనంతరం పార్టీకి అండదండలుగా ఉన్నటువంటి పార్టీ కార్యకర్తలని నాయకులని అధికారంలోకి వచ్చిన వైసీపీ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య తమను పట్టించుకోలేదని వదంతులు వినిపిస్తూ ఉన్నాయి. వైసీపీ పార్టీకి ఎమ్మెల్యేగా పోటీ చేసిన రావి వెంకటరమణను అధిష్టానం పార్టీనుండి సస్పెండ్ చేయడంతో సొంత పార్టీలోనే తీవ్ర వ్యతిరేకత దీంతో పార్టీ కోసం కష్టపడి కార్యకర్తలు నాయకులు కరువయ్యారు .ఈ విధంగా ప్రతిపక్ష అభ్యర్థి ధూళిపాల నరేంద్ర కుమార్ నియోజకవర్గంలో మరింత బలం పెంచుకున్నారు. వైసీపీ పార్టీలో ఉన్న నాయకులను ఆదరించకపోగా వాళ్లపై తప్పుడు కేసులు పెట్టాడైన అపవాదు అధికార పార్టీ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యపై ఉంది. పొన్నూరులోవైసీపీ పార్టీలో గత ఎన్నికలలో కిలారి వెంకట రోశయ్య ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిలో హవాలో గెలిచారు. వైఎస్సిపి అభ్యర్థిగా తొలిసారి ఎన్నికల్లో పోటీ చేసిన కిలారి వెంకట రోశయ్య ఈ స్థానంలో జెండా పాతారు. కాగా ప్రస్తుతం పరిస్థితులు దానికి అనుకూలంగా లేవు. ఈసారి కిలారి వెంకట రోశయ్యను ఎంపీ అభ్యర్థిగా పంపి స్థానికంగా ఎమ్మెల్యే అభ్యర్థిగా అంబటి మురళీకృష్ణను కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని బరిలోకి దింపింది వైకాపా. నియోజకవర్గంలో 60000 పైచిలుకు ఉన్న కాపు ఓటర్లు ఎవరికి పట్టం కడతారు అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఓవైపు బిజెపి జనసేన తో కలిపి టిడిపి అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రచారంలో దూసుకుపోతుండగా మరోవైపు వైఎస్ఆర్సిపి అభ్యర్థి అంబటి మురళీకృష్ణ ప్రచార హోరుని పెంచారు. ఈ మధ్యలో రావి వెంకటరమణ తెలుగుదేశం పార్టీలోకి వెళ్తారని పుకార్లు లేవడంతో రానున్న ఎన్నికలు ఏ విధంగా ఉంటాయనేది రసంతనంగా మారింది. రావి వర్గం తెదేపాకు వెళితే ప్రస్తుతం ఉన్న సమీకరణాలు మారే పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనా ఇన్నాళ్లు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభిమానులుగా ఉన్న రావి వర్గం కార్యకర్తలు నాయకులు తెలుగుదేశం పార్టీకి ఏ విధంగా అనుకూలంగా చేస్తారనేది ప్రశ్నార్థకమే. రానున్న కాలంలో పరిస్థితులు ఏ విధంగా మారుతాయి అనేది పొన్నూరు నియోజకవర్గంలో ఆసక్తికరంగా మారాయి. ఓటర్ల నాడి ఏ విధంగా ఉంటుందనేది.. ఏది ఏమైనా మే 13 వరకు వేచి చూడాల్సిందే.

# స్వచ్ఛందంగా వాలంటీర్ల రాజీనామా




తుళ్లూరు మేజర్ న్యూస్ : రాజధాని ప్రాంతమైన తుల్లూరు మండల కేంద్రంలోని పలు గ్రామాల వాలంటీర్లు రాజీనామా చేశారు సోమవారం తమ రాజీనామా పత్రాలను ఎండిఓ శివన్నారాయణకు అందజేశారు బోరుపాలెం అబ్బరాజుపాలెం హరిచంద్రపురం మందడం వెలగపూడి వెంకటపాలెం గ్రామాలకు చెందిన 50 మంది వాలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఎండిఓ కు అందజేశారు వ్యక్తిగత అవసరాల నిమిత్తం రాజీనామా చేశామని రాజీనామా పత్రంలో పేర్కొన్నారు.

# ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు




రెంటచింతల మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రెంటచింతల లోని ఫాతిమా విద్యానికేతన్ పాఠశాలలో సోమవారం నిర్వహించిన ముందస్తు ఉగాది వేడుకలు అలరించాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలుగుదనం ఉట్టిపడేలా సంప్రదాయ దుస్తులు ధరించారు. పాఠశాలలో షడ్రుచుల సమ్మేళనంతో తయారు చేసిన ఉగాది పచ్చడిని విద్యార్థులకు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో తెలుగు పండిట్ షేక్ అబ్దుల్లా శ్రీ క్రోదినామ సంవత్సర ఉగాది పర్వదిన పంచాంగాన్ని విద్యార్థులకు అర్ధమయ్యేలా తెలియచేసి పండగ యొక్క ప్రాముఖ్యత ను విద్యార్థులకు తెలియచేసారు.పాఠశాల హెచ్.ఎమ్ ఏరువ. స్టెఫీ స్టార్ మాట్లాడుతూ ఉగాది పచ్చడి ఏవిధంగా తయారు చేయాలో ,ఉగాది పచ్చడి యొక్క రుచులు వాటి స్వభావాన్ని తెలిపారు.పాఠశాల డైరెక్టర్ ఏరువ మర్రెడ్డి మాట్లాడుతూ పాఠశాల లో ప్రతీ సంవత్సరం ముందస్తు ఉగాది వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషకరమన్నారు,విద్యార్థులకు ఉగాది పచ్చడి పంచిపెట్టి ముందస్తు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబటి ప్రచారానికి బ్రహ్మారథం పడుతున్న ప్రజలు



పొన్నూరు మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సిపి పొన్నూరు నియోజకవర్గ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ చేస్తున్న ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. సోమవారం పొన్నూరు పట్టణం 6 ,7 వార్డుల్లో జరిగిన ప్రచారంలో ప్రజలు హారతులు పూలమాలలతో పూల వర్షంతో స్వాగతం పలుకుతున్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన పథకాలను తిరిగి కొనసాగించాలంటే వైఎస్ఆర్సిపి పార్టీకు ఓటేయాలని అంబటి మురళీకృష్ణ కరపత్రాలు అంద జేస్తూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తిరిగి పున ప్రతిష్టించేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైకాపా అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ఆంధ్ర రాష్ట్రంలో విద్య వైద్యం వ్యవసాయ రంగాలలో పెను మార్పులను తీసుకువచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దీన వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందరి హృదయాల్లో నిలబడిపోయారన్నారు. తెదేపా హయాంలో నారా చంద్రబాబు నాయుడు ఏ ఒక్క పథకం కూడా ప్రజల మన్ననలు పొందే విధంగా తీసుకురాలే దని ఆయన పేర్కొన్నారు. తిరిగి కల్లబొల్లి మాటలతో ప్రజల మధ్యకు వచ్చి మోసగించేందుకు తెదేపా అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మీ మధ్య వస్తారని వారి మాటలు నమ్మొద్దని ఆయన పేర్కొన్నారు. అనేక సంక్షేమ పథకాలను ఎటువంటి అవినీతి లేకుండా నేరుగా పేద ప్రజల ఖాతాల్లోకి జమ చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని తిరిగి ఆ సంక్షేమ పథకాలు అమలు కావాలంటే పాలన తిరిగి రావాలని ఆయన పిలుపునిచ్చారు. మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించడం ద్వారా తిరిగి సంక్షేమ పథకాలను అమలు అయ్యే విధంగా పేదలు సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాలో చేరిన టిడిపి కార్యకర్తలు



పొన్నూరు మేజర్ న్యూస్ : స్థానిక 7 వ వార్డుకు చెందిన తెదేపా కార్యకర్తలు నాయకులు వైయస్సార్సీపి కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు. వైఎస్ఆర్సిపి అభ్యర్థి అంబటి మురళీకృష్ణ ప్రచారంలో భాగంగా ఏడవ వార్డులో పర్యటిస్తుండగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పథకాలకు ఆకర్షితులైన సుమారు 50 కుటుంబాలు అంబటి మురళీకృష్ణ ఆధ్వర్యంలో కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు. వైఎస్ఆర్సిపి అభ్యర్థి గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. వార్డుల్లోని సమస్యలను తెదేపా గాలికి వదిలేసిందని తాను గెలిచిన తర్వాత వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని అంబటి మురళి కృష్ణ హామీ ఇచ్చారు. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి లో 20 కుటుంబాలు చేరిక



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మాచర్ల పట్టణంలోని 30వ వార్డు వినాయకుడు గుట్ట కాలనీకి చెందిన 20కుటుంబాలు వారు టిడిపి పార్టీనీ వీడి సోమవారం వైసీపీలోకి చేరారు. ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి ఖచ్చితమైన గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ మంద సంతోష్, వేల్పుల గురవయ్య, బొంగురు, సజ్జన్ తదితరులు ఉన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మాచర్ల పట్టణం 8 వ వార్డుకు చెందిన ఖానాల శివారెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దిగపు వెంకట్రామిరెడ్డి, మద్దిగపు శ్రీనివాసరెడ్డి, శివారెడ్డి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గుజ్జుల నాగిరెడ్డి, ఉప్పలపాటి కృష్ణ, దొండ ఆంజనేయులు, నూలు వెంకట్ నారాయణ, నాగ కుమార్, కరెంటు బాలు, శ్రీను నాయక్, పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

## పెరోల్ పై వచ్చిన ఖైదీ హత్య



పొన్నూరు మేజర్ న్యూస్ : ఓ హత్య కేసులో శిక్ష అనుభవిస్తూ ఖైదీ యాజలి గోపి (36)ఆదివారం రాత్రి హత్యకు గురయ్యాడు. రాడ్ బెండింగ్ పని చేసుకుంటూ డివిసి కాలనీలో నివసిస్తున్న యాజలి గోపి దుర్వేసనాలకు లోనై తరచూ గొడవలు పడుతుండే వాడు .స్నేహితుల మధ్య ఆదివారం రాత్రి జరిగిన గొడవలో హత్య కావించబడ్డాడు. డివిసి కాలనీలోని వేపచెట్టు సమీపంలో మున్సిపాలిటీ కు చెందిన ఖాళీ స్థలంలో హత్య చేసి పడేయడం జరిగింది .అతని మృతదేహాన్ని సోమవారం ఉదయం కనుగొన్న స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన పొన్నూరు అర్బన్ సీఐ భాస్కర్ నేతృత్వంలో పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలాన్ని పరిశీలించి హత్యకు గల కారణాలను అన్వేషిస్తున్నారు. ఇతను గతంలో ఆరేళ్ల క్రితం క్యారం బోర్డు ఆడుతుండగా జరిగిన గొడవలో ఒకరిని హత్య చేయడంతో నేను నిరూపణై శిక్షను అనుభవిస్తున్నాడు. శిక్షాకాలంలో పెరోల్ పై ఇంటికి వచ్చిన యాజలి గోపి హత్య కు గురి కావడంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. పోలీసులు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసును విచారిస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మాచర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మాచర్ల పట్టణంలోని 1, 2, 3 వార్డులలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గెలిస్తే అమలు చేసే 9 గ్యారెంటీల గురించి ప్రజలకు వివరించి కరపత్రాలను అందజేశారు. తమ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుకు వేసి కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ లక్ష రూపాయల మహాలక్ష్మి పథకం, 5 లక్షలతో ఇల్లు కట్టించే పథకం, రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ ప్రజల హృదయ ల్లోకి దూసుకెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్లాక్ కమిటీ సభ్యులు వంగపాటి నాగరాజు ,షేక్ బాబు, కొమ్ముకోటేశ్వరరావు, గాదె పుల్లారెడ్డి, షేక్ ముస్తఫా, దెబ్బయ్య , నాజర్ వలి,తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎంలో పరిశోధనల పరంగా జరుగుతున్న అభివృద్ధి ప్రశంసనీయం



మంగళగిరి,మేజర్ న్యూస్: ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో పరిశోధనల పరంగా జరుగుతున్న అభివృద్ధి ప్రశంసనీయమని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (హైదరాబాద్) మాజీ డైరెక్టర్, ఇన్సిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ముంబయి) డైరెక్టర్ ఆచార్య మన్నేపల్లి లక్ష్మీకాంతం పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం పరిశోధనలను ప్రోత్సహించే ఉద్దేశంతో మంజూరు చేస్తున్న వివిధ రకాల గ్రాంట్లను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.కేంద్ర ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ద్వారా మంజూరు చేసిన రూ.2.20 కోట్ల నిధులతో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఎన్ఎంఆర్ (న్యూక్లియర్ మాగ్నటిక్ రెసోనెన్స్) సెంటర్ను సోమవారం ఉదయం ఆచార్య లక్ష్మీకాంతం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె వర్సిటీ పరిశోధనా రంగ విద్యార్థులు, ప్రొఫెసర్లను ఉద్దేశించి మాట్లాడారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రొఫెసర్లు తయారు చేస్తున్న పరిశోధనా పత్రాలు నూతన ఆవిష్కరణలకు ప్రాణం పోస్తున్నాయనీ,భవిష్యత్తులో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అద్భుతాలు సృష్టించడం ఖాయమని కొనియాడారు.వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్కుమార్ ఆరోరా మాట్లాడుతూ,పరిశోధనలకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పిస్తున్నామనీ, ఇందులో భాగంగానే ఈ నెల 13న రీసెర్చ్ సమ్మేళనాన్ని నిర్వహించనున్నామన్నారు. వర్సిటీ పరిశోధనల పురోగతి కోసం శ్రమిస్తున్న నారాయణరావు, మన్నాథన్, రంజిత్ థాపాలను ఎన్ఎంఆర్గా వీసీ అభివర్ణించారు. యూనివర్సిటీలోని ప్రతి ఒక్క ప్రొఫెసరూ నూతన ఆవిష్కరణల కోసం శ్రమించాలనీ,ధృఢ సంకల్పం ఉంటే సాధ్యం కానిది లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం ఈ దశాబ్దంలో ఎన్నో జాతీయ పరిశోధనా మిషన్లను ప్రారంభించి గ్రాంట్లు మంజూరు చేస్తుందనీ, వీటి కోసం యూనివర్సిటీ ప్రొఫెసర్లు విస్తృతంగా కృషి చేయాలని నారాయణ రావు కోరారు. పరమాణు నిర్మాణంలోని అణువుల శాతాన్ని వాటి స్వచ్ఛత ను గుర్తించేందుకు ఎన్ఎంఆర్ మిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని సెంటర్ ఇన్చార్జి డాక్టర్ మన్నాథన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ సలహాదారు ఆచార్య వజ్జా సాంబశివరావు, రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్కుమార్, రీసెర్చ్ డీన్ డాక్టర్ రంజిత్ థాపా,ఆకడమిక్స్ డీన్ డాక్టర్ వినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు ఆశయాలను కొనసాగిద్దాం




పెదకాకాని మేజర్ న్యూస్ : కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు ఆశయాలను కొనసాగిద్దామని పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ పిలుపునిచ్చారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అగ్రనేత పోరాట యోధుడు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 30వ వర్ధంతి సందర్భంగా పెదకాకాని గ్రామ సిపిఐ పార్టీ ఆఫీసు నందు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ పాల్గొని మాటాడుతూ కామ్రేడ్ చంద్ర రాజేశ్వంరావు గారు జమీందారీ కుటుంబంలో జన్మించిన ప్పటికీ ఆనాటి భారత కమ్యూనిస్టు పార్టీ ఆశయా లను అందిపుచ్చుకొని ఆనాటి జమీందారీ వ్యవస్థ మరియు పెత్తందారి వ్యవస్థలను ఎదిరించి తన ఆస్తులను సైతం ప్రజలకు పంచి పెట్టి సిపిఐ ప్రధాన కార్య దర్శిగా ఎన్నికై దున్నేవాడిదే భూమి పండించేవాడు వాడే ఆసామి అనే నినాదంతో దేశవ్యా ప్తంగా భూ పోరాటాలు కొనసా గించి అనేకమంది పేదలకు పంట భూములు బంజర భూములు ఇళ్లస్థలాలు పంచి ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుంది అన్నారు సిపిఐ చేసిన పోరాటాలలో భాగంగా రాజ భరణాలు రద్దు బ్యాంకులు జాతీయం చేయటం వంటివి సాధించటం జరిగిందన్నారు వారు మరణించేనాటికి ఒక వీలునామా రాసి ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు ఆ వీలునామాలో నేను వస్తూ ఏమి తీసుకు రాలేదు పోయేటప్పుడు ఏమి తీసుకుని వెళ్ళటం లేదని నా పుస్తకాలు లైబ్రరీకి ఇవ్వమని నా బట్టలు అవసరమైన వారికి ఇవ్వమని నేను ఎటువంటి ఆస్తులు కూడా పెట్టలేదని తుది శ్వాస వదిలిన మహానీయుడు అన్నారు ఆయన ఆశయాల సాధనకు యువతి యువకులు విద్యార్థులు కృషి చేయాలని మరీ ముఖ్యంగా రానున్న ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించి నిజాయితీ నిబద్ధత కలిగిన వ్యక్తులను ఎన్నుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి గొట్టంటి రమణ కుమార్ గోపి సుబ్బారావు బొట్టు శ్రీనివాసరావు ఆర్ మోజెస్ బాబు దర్శి లింగారావు గంగ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయాన్ని సమాధి చేసిన సీయం: జూలకంటి



మాచర్ల మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సామాజిక న్యాయానికి సమాధి కట్టిన వ్యక్తిఅని రాష్ట్ర వ్యాప్తంగా వేలాది అసైన్డ్ భూములను వైసిపి నేతలు కబ్జా చేశారని మాచర్ల నియోజకవర్గ టిడిపి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అన్నారు.సోమవారం అయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జగన్ మద్యనిషేధం చేయకపోగా 4 రేట్లు మద్యం రేట్లు పెంచారని, మద్యం అమ్మకాల్లో రాబోయే ఆదాయాన్ని కూడా హామిగా చూపించి 15 వేల కోట్ల రుణం తేవడం సిగ్గు చేటన్నారు. సంక్షేమ పథకాల కోసం చంద్రబాబు బడ్జెట్లో 19 శాతం ఖర్చుపెడితే వైసీపీ ప్రభుత్వం15 శాతం మాత్రమే ఖర్చుచేసింది.గంజాయి ఎక్కడ పడితే అక్కడ విచ్చల విడిగా దొరుకుతోంది. మెగా డిఎస్సి జాబ్ క్యాలండర్,సీపీఎస్ రద్దు ఎక్కడ అని ప్రశ్నించారు. అక్రమ ఇసుక, గ్రానైట్,అక్రమ మైనింగ్, గ్రావెల్ దోపిడీకి విచ్చలవిడిగా జరుగుతోందన్నారు. రుషి కొండకు గ్రీన్ మ్యాట్ కప్పి కవర్ చేయొచ్చు కానీ లో మట్టి, గ్రావెల్ దోపిడీ గుంతలు సాక్షాలు సజీవంగానేఉన్నాయన్నారు. జగన్మోహన్ రెడ్డి ఓటమిని అంగీకరిస్తున్నారు.ఓటమి భయంతో అవ్వ తాతలకు పెంక్షన్ ఇవ్వకుండా ఖజానాను పార్టీ కాంట్రాక్టర్లకు మళ్లించాడు. టీడీపీ ప్రభుత్వం లో నారా లోకేష్ పల్నాడు ప్రాంతానికి 600 కోట్ల నిధులు తీసుకువస్తే మీ ప్రభుత్వం లో ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టలేదు. సొంత చెల్లి షర్మిలను తన సొంత సోషల్ మీడియా అవమానిస్తుంటే చిక్కటి చిరునవ్వు నవ్వుతున్నాడ న్నారు. ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి సెంటిమెంట్ కోసం హత్యలతో విజయమ్మ ,షర్మిల, సునీతా ఏమవుతోందో నన్న భయం వెంటాడు తోందన్నారు. ఈ సమావేశంలో బిజెపి,జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మాచర్ల పట్టణంలోని 26 వార్డులో రహమనియా మసీదు నందు ప్రభుత్వ విప్ మాచర్ల శాసనసభ్యులు, మాచర్ల వైఎస్ఆర్సిపి అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నరసరావుపేట వైఎస్ఆర్సిపి పార్లమెంట్ అభ్యర్థి పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్, వైయస్సార్సీపి రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, పార్టీ నాయకులు కొమ్మారెడ్డి చలమారెడ్డి ఆదివారం ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మైనార్టీ సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రంజాన్ పండుగ మతసామరస్యానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన కార్యదర్శి బోయ రఘురామిరెడ్డి, కౌన్సిలర్లు మస్తాన్, కరిముల్లా, దస్తగిరి, పార్టీ నాయకులు ఉప్పలపాడు జానీ, జలీల్, సీలింగ్ భాష, ట్రాక్టర్ కరిముల్లా తదితర పార్టీ నాయకులు మత పెద్దలు పాల్గొన్నారు

# టిడిపి కార్యాలయానికి నిప్పంటించిన దుండగులను శిక్షించాలి : జీవి ఆంజనేయులు



నరసరావుపేట మేజర్ న్యూస్ : క్రోసూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి ఆదివారం అర్ధరాత్రి నిప్పు అంటించిన దుండగులను శిక్షించాలని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సోమవారం ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. కూటమి నేతలు సభలు సమావేశాలు నిర్వహించుకునేందుకు వీలుగా ఇటీవల భూషయ్య కాంప్లెక్స్ వద్ద టిడిపి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ తాటాకుల పందిరి ఏర్పాటు చేయగా గుర్తు తెలియని దుండగులు పందిరికి నిప్పంటించి దగ్ధం చేయడం దుర్మార్గమని ఖండించారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రజా గళం సభ విజయవంతం కావడంతో ఓర్వలేక కొందరు దండగులు మరుసటి రోజే టిడిపి కార్యాలయం పై నిప్పంటించారని, ముమ్మాటికీ వైసీపీ నాయకుల పనేనని ఆయన ఆరోపించారు. తాటాకుల పందిరి దగ్ధమవుతుంటే సమీపంలో ఉన్న అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించిన ఆలస్యంగా రావడం గమనిస్తే అగ్నిమాపక యంత్రాన్ని వైసీపీ నేతలే అడ్డుకున్నారని ఆరోపించారు. కేవలం ఓటమి భయంతోనే టీడీపీ పార్టీ కార్యాలయం దండగలు తగలబెట్టారని, టిడిపి శ్రేణులు కూడా అలాగే తెగబడితే పరిస్థితి మరోలా ఉంటుందని, ఓటమి భయంతో వైసిపి నేతలు ఇటువంటి తప్పుడు మార్గాలు ఎంచుకుంటున్నారని అన్నారు. ఎన్నికలు దగ్గర పడుతుండడంతో వైసీపీ నేతలు ఇటువంటి విధ్వంసాలు, అశాంతిని నెలకొల్పడానికి కుట్రలు చేస్తుందన్నారు. క్రోసూరు టిడిపి కార్యాలయానికి నిప్పంటించిన దుండగులను వెంటనే గుర్తించి పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఓటమి భయంతో...నీచ రాజకీయాలు చేస్తున్న వైసీపీ నాయకులు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు "ప్రజాగళం" సభ సత్తెనపల్లిలో విజయ వంతం ఐన సందర్భంగా వైసీపీ నాయకులకు కంటి మీద కునుకు లేక ఓటమి భయంతో...నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని పార్టీ నాయకు లు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజాగళం సభకు రాజుపాలెం, నకరికల్లు, ముప్పాళ్ళ, మండలాల నుండి వచ్చే వారి కోసం ఈద్గా పక్కన ఉన్న మైదానంలో భోజన ఏర్పాట్లు చేసారని, ప్రశాంత వాతావరణంలో వచ్చిన వారందరు భోజనాలు చేసి వెళ్లారని, పవిత్రమైన ఈద్గా స్థలంలో ప్రవేశం లేకుండా గేటుకు తాళాలు వేసి పక్కనున్న మైదానంలో అడ్డంగా కర్టన్లు కట్టారన్నారు. కాని సభ, భోజనం కార్యక్రమాలు విజయవంతం ఐన సందర్భాన్ని జీర్ణించుకోలేని కొంత మంది వైసీపీ ముస్లిం నాయకులు అర్ధరాత్రి ఈద్గా మైదానంలో తాగి పడేసిన మందు బాటిల్లు, ఖాళీ గ్లాసులు అక్కడ పడేసి, టిడిపి వారిపై నెపం మోపుతున్నారని వారు ఆరోపించారు. ముఖ్యంగా ఇమామ్ కూర్చునే నెంబర్ మీద కూడా ఖాళీ సీసాలు, గ్లాసులు పెట్టారంటే వైసీపీ వాళ్ళు ఎంత నీచనికి దిగజారా రో తెలుస్తుందన్నారు. వైసీపీ నాయకులు నెంబర్ ను పాలతో శుభ్రం చేసేటప్పుడు కాళ్ళకు చెప్పులు వేసుకొని మందు తాగి శుభ్రం చేయటం ఎంతవరకు సమంజసమో పవిత్రత అంటే అదేనేమో వారి విజ్ఞతకే వదిలేస్తున్నాము.. వారు దిగజారుడు రాజకీయాలు చేసిన నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని గ్రహించాలి. మంత్రి అంబటి రాంబాబు కులాల మధ్య చిచ్చు పెట్టె రాజకీయం మానుకోవాలని టిడిపి నాయకులు హితవు పలికారు. పవిత్ర ముస్లిం ప్రాంతాలను రాజకీయా లకు వాడుకునే వైసీపీ ముస్లిం నాయకుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము. సోమవారం"కన్నా" ప్రజా వేదికలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ పెద కరిముల్లా, రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ మహబూబ్, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్ జానీ ఖాజావలి, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ఖాసీం ( రాంబో బుడే ) పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి నూర్ బాషా జాన్ బాబు, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ చిన్న అబ్దుల్ నబి, పట్టణ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, మైనారిటీ నాయకుకు షేక్ దూదేకే, సయ్యద్ జాన్ సైదా, సయ్యద్ మహబూబ్ షరీఫ్, షేక్ జాకీర్, సయ్యద్ బాషు, షేక్ ముస్తఫ, షేక్ నాగులు, షేక్ అహమ్మద్,షేక్ జిలాని, షేక్ వడ్డవల్లి నాగులు, షేక్ బొకర్ సైదా, సయ్యద్ నాగులు, షేక్ ఎండీ గౌస్, నూర్ బాషా సాంబా, చిట్యాల బాజీ, షేక్ మౌలాలి, సయ్యద్ కలి, షేక్ బాజీ, నూర్ బాషా బాషా, నూర్ బాషా వలి, సయ్యద్ కిరోసిన్ సైదా, షేక్ మొహమ్మద్, షేక్ గండ్లూరు దాదు, నూర్ బాషా మస్తాన్, షేక్ టైలర్ షరీఫ్, పాల్గొన్నారు.

# మాపై నిరాధార ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం : ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



పెదకూరపాడు మేజర్ న్యూస్: క్రోసూరులో టీడీపీ ఆఫీసు వద్ద పందిరి దగ్ధమైన ఘటనలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ ఆరోపణలపై పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్పందించారు. గత ఐదేళ్లుగా పెదకూరపాడులో ప్రశాంత వాతావరణం ఉందని.. కానీ టీడీపీ అభ్యర్థిని ప్రకటించిన రోజు నుంచి ఇలాంటి ఘటనలు జరు గుతున్నాయన్నారు. టీడీపీ కార్యా లయం వద్ద పందిరి దగ్ధమైన ఘటనతో తనకేం సంబంధం అని ప్రశ్నించారు. కార్యకర్తలు, బైకులు, కుర్చీలు అన్నీ క్షణాల్లో మాయం చేసి వాళ్లే పందిరి తగలబెట్టుకున్నారన్నా రు. గతంలో ధరణికోటలో తమ వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయాన్నితగలబెడుతూ ఇద్దరు టీడీపీ కార్యకర్తలు రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయారన్నారు. ఇప్పుడు ఎవరు నిప్పు అంటించారో తెలియదంటూనే తమపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ప్రజా ప్రతినిధిగా ఈ ఘటనను ఖండిస్తున్నానని బాధ్యులను వెంటనే గుర్తించి శిక్షించాలని పోలీసులను కోరుతున్నానన్నారు. క్రోసూరు ప్రజాగళం సభలో తనపై చంద్రబాబు ఆరోపణలకు తాను సమాధానమిచ్చానన్నారు. అంతే కాని విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా తాను మాట్లాడలేదన్నారు. ఇప్పటికైనా ప్రజలు అర్థం చేసుకొని విధ్వంస రాజకీయాలకు తెరతీస్తున్న టీడీపీ నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలని తాను కోరుతున్నానన్నారు.

# నీచమైన సంస్కృతికి తెర లేపిన వైసిపి - కొమ్మాలపాటి



పెదకూరపాడు మేజర్ న్యూస్: అర్ధరాత్రి క్రోసూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం దహనం, ఘటన చూస్తుంటే అధికార వైసిపికి ఓటమి భయం పట్టుకుందని దానిలో భాగంగానే ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడ్డారని అన్నారు.శనివారం నాడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు తలపెట్టిన ప్రజా గళం సభ సక్సెస్ తో అధికార పార్టీ కి వెన్నులో వణుకు మొదలైందని దానిలో భాగంగానే ఇటువంటి కవ్వింపు చర్యలకు దిగారన్నారు. గతంలో పెదకూరపాడు నియోజకవర్గంలో ఇటువంటి చర్యలు ఏరోజైనా జరిగాయా, ప్రజలందరూ కూడా విజ్ఞతలో ఆలోచించి తగిన విధంగా బుద్ధి చెప్పాలన్నారు రౌడీ రాజ్యాన్ని అంతమొందించాలి అంటే ఓటు అనే ఆయుధంతో చావు దెబ్బ కొట్టాలని అన్నారు.

# సిపిఎం సీనియర్ నాయకులు "కంబాల" మృతి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: సత్తెనపల్లి మండలం, ఫణిదం గ్రామ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కంబాల శివ (70) గత కొన్ని రోజులుగా కోమలో ఉండి సోమవారం మరణించారు. కంబాల శివ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అనుముల లక్ష్మేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... శివ మరణం గ్రామ పార్టీకి వ్యవసాయ కార్మిక సంఘానికి తీరనిలోటని పేర్కొన్నారు. గ్రామంలో ఉపాధి హామీ పనులు సక్రమంగా అమలు చేయాలని జరిపిన పోరాటంలో ముందుండే వారని, రజకుల ఇళ్ల స్థలాల పోరాటంలో అగ్రభాగాన నిలబడి ఇళ్ల స్థలాలు తెప్పించడంలో కీలక పాత్ర పోషించారని, గ్రామంలో జరిగే అనేక పోరాటాల్లో ఎర్ర చొక్కా తెల్ల ప్యాంటు వేసుకొని ముందుండి ప్రచారం నిర్వహించే వారిని, అలాంటి నిజాయితీ గల కంబాల శివ మరణం ప్రజా ఉద్యమాలకు తీవ్ర నష్టమని ఆయనన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గంజి మాల రవిబాబు మాట్లాడుతూ... కంబాల శివ కూలి సంఘం లో చాలా చురుగ్గా పనిచేసేవారని, గ్రామంలో సంఘ నిర్మాణానికి ఎంతగానో కృషి చేశారని, ఆయన లేని లోటు కూలి సంఘానికి తీరనిలోటన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల పెండ్యాల మహేష్, గ్రామ పార్టీ నాయకులు రావూరి పూర్ణచంద్రరావు, కోలకోట్ల వెంకటేశ్వర్లు, షేక్. హుస్సేన్, గ్రామ పార్టీ శాఖ కార్యదర్శి వంగర తులసీరామ్, యువజన సంఘం నాయకులు జడ రాజ్ కుమార్, ప్రజానాట్యమండలి నాయకులు దుగ్గి నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు దుగ్గి మేరమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి సుజాత, మహిళా సంఘం నాయకులు జై అనూష తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో విస్తృత పర్యటన చేసిన "కన్నా"



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గం, సత్తెనపల్లి పట్టణంలో సోమవారం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ విస్తృతంగా పర్యటన చేశారు. ఆయన చిరు వ్యాపారులతో మాటమంతి నిర్వహించారు. స్వయంగా వెళ్లి పలకరించి, వారి ఇబ్బందులు గురించి ఆరా తీశారు. చిరు వ్యాపారులకు అండగా ఉంటానని భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... వ్యాపారులందరూ గత ప్రభుత్వంలో చాలా నష్టపోయామని వాపోతున్నారన్నారు. అందరికీ హామీ ఇస్తున్న తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం రాగానే వ్యాపారులందరికి అన్ని రకాలుగా అండగా ఉంటామని, వ్యాపారం చేసుకోవడానికి అన్ని రకాలుగా సదుపాయాలు కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న నియోజకవర్గ, పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాగర్ కుడి కాలువకు తాగునీటి విడుదల



విజయపురిసౌత్, మేజర్ న్యూస్: నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడికాలువకు సోమవారం అధికారులు తాగునీటి ని విడుదల చేశారు.కృష్ణానది యాజమాన్య బోర్డు ఈఈ శివ శంకరయ్య పర్యవేక్షణలో కుడికాలువ 5,7వ గేట్ల ద్వారా 5,500 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఈ ఈ శ్రీహరి విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తాగునీటి అవసరాల నిమిత్తం 5 టీఎంసీల నీటిని రోజుకు 5,500 క్యూసెక్కుల చొప్పున 10 రోజుల పాటు విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ మురళీధర్,జేఈ బాబుమియా,సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపిలోకి ఆగని వలసలు



నరసరావుపేట మేజర్ న్యూస్ : నరసరావుపేట పట్టణంలో స్థానిక 25 వార్డ్ నుండి యాదవ్ సామాజికవర్గానికి చెందిన 20 కుటుంబాలు సోమవారం నరసరావుపేట టీడీపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి చదలవాడ అరవింద బాబు తనయుడు చదలవాడ ఆదిత్య సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రస్తుత ప్రభుత్వ పాలన ఎలా ఉందో అందరికీ తెలుసని... ఈ పరిస్థితులు గాడిన పడాలి అంటే అది కేవలం ప్రియతమా నేత చదలవాడ అరవింద బాబు లాంటి నేత వల్లే సాధ్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో అప్పులు చేసే నాయకుడు కాదు విజన్ ఉన్న నాయకుడు కావాలని.. అందుకే టీడీపీలో చేరామని చెప్పుకొచ్చారు. ఆదిత్య మాట్లాడుతూ.... నరసరావుపేట నియోజకవర్గం రాక్షస పాలనతో అల్లాడిపోతోందని అన్నారు. ఇసుక ,మైనింగ్ మాఫియాల అక్రమ రాజ్యం నడుస్తోందని విమర్శించారు. నియోజకవర్గం బాగుపడాలి అంటే బాబు రావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొండ్రగుంట కృష్ణ మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు ని కలిసిన "పారా" సోదరులు



నూజెండ్ల మేజర్ న్యూస్ :- వినుకొండ నియోజకవర్గం నూజెండ్ల మండలం కొత్త జడ్డవారిపాలెం గ్రామానికి చెందిన విద్యావేత్త డాక్టర్ లక్ష్మయ్య %రాూ% స్టడీ సర్కిల్ వ్యవస్థాపకులు డాక్టర్ పారా వెంకట లక్ష్మయ్యగారు తన సోదరులతో కలిసి ప్రజాగళం యాత్రలోలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కలిశారు. ఈ సందర్భంగా పారా లక్ష్మయ్య సోదరులను చంద్రబాబు ఆప్యాయంగా పలకరించారు. ఎన్నికలు సమీపిస్తు న్నందున పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. భవిష్యత్లో మంచి గుర్తింపు ఉంటుందని "పారా"కి బాబు భరోసా ఇచ్చారు. కాగా గత కొద్ది నెలల క్రితం చంద్రబాబు ఆదేశాల మేరకు టిడిపి పార్టీలో చేరిన పారా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. డాక్టర్ పారా లక్ష్మయ్య ఢిల్లీ, హైదరాబాద్, డెహ్రాడూన్, విజయవాడ, తిరుపతి, వినుకొండ లో ఐఏఎస్ స్టడీస్ సర్కిల్ నిర్వహిస్తూ ఎంతో మందిని కేంద్ర సర్వీస్ లైన IAS,IPS,IRS లు, రాష్ట్ర సర్వీసు లైన గ్రూప్-1, గ్రూప్ -2? వంటి ఉన్నత ఉద్యోగులు గా తీర్చి దిద్దుతూ రాష్ట్ర, దేశ వ్యాప్తంగా పేరు పొందటం వినుకొండ ప్రాంతానికి గర్వకారణం.

## చేనేత పద్మశాలి సామాజిక వర్గం నుండి మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నా..!



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : మంగళగిరి నియోజకవర్గం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు చిక్కా బాల సూర్య ప్రకాష్ ప్రకటించారు మంగళగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాల సూర్యప్రకాష్ మీడియాతో మాట్లాడుతూ మంగళగిరి పద్మశాలి సామాజికవర్గం నిరుపేద చేనేత కుటుంబ నేపథ్యం నుండి వచ్చానని, గత 50 సంవత్సరాలుగా చేనేతల పేర్లు చెప్పుకొని మంగళగిరిలో అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీలు పబ్బం గడిపాయని అన్నారు చేనేత వర్గాలతోపాటు స్వర్ణకారులకు, ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల సంక్షేమ కోసం ప్రధాన రాజకీయ పార్టీలు దృష్టి పెట్టలేదని విమర్శించారు సాటి చేనేత కార్మికునిగా చేనేతల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, ప్రజలు ఒక అవకాశం ఇచ్చి తనను గెలిపిస్తే అన్ని సామాజికవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.

# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు జంబో గొడుగుల పంపిణీ

మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : రోడ్ల వెంబడి చెప్పులు కుట్టుకునేవారు, కొబ్బరి బొండాలు అమ్ముకునేవారు తదితర చిరువృత్తులు చేసే పేద వ్యాపారులకు మంగళగిరిలోని రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం అరవింద హైస్కూల్ ప్రక్కన గల గ్రౌండ్ నందు జంబో గొడుగులను పంపిణీ చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ గుంటూరు జిల్లా వైస్ చైర్మన్ రామచంద్రరావు ముఖ్యఅతిథిగా హాజరై గొడుగుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేసవిలో వేడి నుంచి తట్టుకునేం దుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని చిరు వ్యాపారులు



తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండి యన్ రెడ్ క్రాస్ సొసైటీ తెనాలి చైర్ పర్సన్ ఎం భానుమతి, డిఎస్పి మహబూబ్ బాషా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గుంటూరు జిల్లా శాఖ ట్రెజరర్ రవి శ్రీనివాస్, మంగళగిరి సబ్ బ్రాంచ్ చైర్మన్ అనిల్ చక్రవర్తి, వైస్ చైర్మన్ గాజుల శ్రీనివా సరావు, ట్రెజరర్ అందే మురళి, సభ్యులు అందే రేవంత్, కుమా ర్, భాష్యం రంగనాథ్ తదిత రులు పాల్గొన్నారు.

# సకల వర్గాల సంక్షేమం జగనన్నతోనే సాధ్యం



సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : సమాజంలోని సకల వర్గాలు ఆధ్యాత్మికంగా , రాజకీయంగా క్షేమంగా ఉండాలి అంటే జగన్మోహన్ రెడ్డి మళ్లీ రావాల్సిందేనని రాష్ట్ర జలవనుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. సోమవారం నియోజకవర్గ కార్యాలయంలో పార్టీలో చేరికల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పట్టణంలోని ఆరో వార్డులో తెలుగు దేశం, జనసేన పార్టీలకు చెందిన క్రియాశీలక శ్రేణులు అంబటి సమక్షంలో వైఎస్ఆర్సిపి తీర్థం పుచ్చుకున్నారు. గుంటూరు జానీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 38వ బూత్ తెదేపా ఇన్చార్జి భాష, ఒంటి పులి అంకమ్మ రాజు, రియాజ్ , జిలాని, షేక్ అహ్మద్, జనసేన కు చెందిన షేక్ కరీముల్లాలు వైయస్సార్సీపి కండు వాలు కప్పుకున్నారు. వీరందరినీ సాధనంగా ఆహ్వానించిన మంత్రి అంబటి మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ వర్గాలకు ఏ ప్రభుత్వం, ఏ రాజకీయ పార్టీ అండగా ఉందో , మీకు రాజకీయ, విద్యా ఉద్యోగ అవకాశాలు అందించిందో ఆత్మావలోకనం చేసుకోవాలన్నారు. వైయస్సార్సీపీలో మీకు సముచిత స్థానం లభిస్తుందన్నారు. మీరు కూటమి పార్టీలకు ఓటు వేస్తే జరిగే నష్టాన్ని , మైనార్టీ వర్గాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పదిమందికి తెలియజేయాలని సూచించారు. ఈనెల 12వ తేదీన రాజుపాలెం నుంచి గుంటూరు వరకు ప్రధాన రహదారిపై సత్తెనపల్లి మీదుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రోడ్ షో ఉంటుందని దీనిని జయప్రదం చేయాలన్నారు . జన సమీకరణకు ప్రతిపక్ష పార్టీల్లాగా మద్యం , నగదు పంపిణీ చేయాల్సిన పని మనకు లేదని జగన్మోహన్ రెడ్డిని చూస్తేనే ప్రజలకు అభిమాన కిక్కు ఎక్కుతుందన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి, ఇతర ముఖ్య నాయకులు, వైఎస్ఆర్ సిపి అనుబంధ సంఘాల బాధ్యులు, ముస్లిం మైనార్టీ నేతలు తదితరులు ఉన్నారు.

# ముదిరాజుల మద్దతు వైఎస్ఆర్సిపికే : నారాయణస్వామి

మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: రాష్ట్రంలో ముదిరాజుల రాజకీయ, ఆర్థిక అభివృద్ధికి కృషి చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే ముదిరాజుల మద్దతు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ కే నారాయణ, డైరెక్టర్ ఈఎం స్వామి తెలిపారు. సోమవారం మాచర్ల పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో వారు పర్యటించి ముదిరాజ్ కులస్తుల తో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజులంతా ఐక్యంగా ఉండి మరోసారి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసేందుకు కృషి చేయాలని అన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాలకు స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పోస్టులు 50 శాతం పదవులు కేటాయించడమే కాకుండా, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో బీసీలకు అత్యధిక



ఎంపీ ఎమ్మెల్యే సీట్లను కేటాయించిన ఘనత వైఎస్ఆర్సిపి పార్టీ, జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ముదిరాజుల ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేసి వారి రాజకీయ ఆర్థిక అభివృద్ధికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాటలు వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లబోయిన రాజు, రాష్ట్ర కోశాధికారి బాలబోయిన పాపారావు, జిల్లా అధ్యక్షులు సాంబశివరావు, మాజీ కౌన్సిలర్ తాళ్ల కొండలు, ముదిరాజ్ సంఘం నాయకులు రేబ్బులపల్లి సాయి, ఎం గురు ప్రసాద్, బొజ్జ అంజిబాబు, బొద్దు నరసింహారావు, పోతురాజు వెంకటేశ్వర్లు, బందారు చెన్నయ్య, మస్తానావు, గాలం కొండలు, గొర్రె వీరయ్య, కొరటా రాంబాబు, బొట్ల శ్రీనివాసరావు, బైరు రామారావు, బాలబోయిన చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# అల్లా దీవెనలు ఎప్పుడూ అందరికీ ఉండాలి - గల్లా మాధవి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా.. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 31,34,38వ డివిజన్లలో ముస్లిం సోదరుల ఇఫ్తార్ విందు కార్యక్రమాలు జరిగాయి. పవిత్ర రంజాన్ ప్రార్ధనల్లో ముస్లిం సోదరులతో కలసి నమాజ్ చేసారు. భక్తి శ్రద్ధలతో.. టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి గల్లా మాధవి పాల్గొన్నారు. ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరుల కు స్వయంగా గల్లా మాధవి భోజనం వడ్డించారు. అనంతరం.. గల్లా మాధవి మాట్లాడుతూ.. అల్లా దీవెనలు ఎప్పుడూ అందరికీ ఉండాలని కాంక్షించారు. ముస్లిం సోదరులు తన పట్ల ఇంత ఆప్యాయతను చూపడం చెప్పలేని అనుభూతి ఇస్తోంది.. వారి ప్రేమానురాగాలు తనపై ఎప్పుడు ఇలాగే ఉండాలన్నారు. టీడీపీ అధికారంలోకి ముస్లిం,మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి పాటు పడతానంటూ గల్లా మాధవి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దగ్గు కిరణ్, షేక్ పర్వీన్, మానం పద్మ శ్రీ, శ్రీనివాస్, దాసరి రమణ, అన్వర్,రంజిత్, నజీర్, అస్మా,చిన్న బాజీ, మన్నేయ, రవి, పుల్లా ,రహీం, ఈరెంటి వర ప్రసాద్,ముత్తినేని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**కూరగాయల మార్కెట్ సందర్శన**

గుంటూరు 23వ వార్డులో నాయుడు మార్కెట్ ను టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి గల్లా మాధవి సందర్శించారు. కూరగాయల వ్యాపారులను పరామర్శించి.. వారి సాధక బాధలను తెలుసుకున్నారు. కొనుగోలుదారుల నుంచి కూరగాయల మార్కెట్ ధరలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక .. మరిన్ని సదుపాయాలతో.. పీవీకే నాయుడు మార్కెట్ ను.. మోడల్ మార్కెట్ గా తీర్చిదిద్దుతామని గల్లా మాధవి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గంటా పెద్దబ్బాయి,రాజీవ్ ఆనంద్, బుడే తదితరులు పాల్గొన్నారు.

పోటీపరీక్షల ప్రత్యేకం

## విజేతల క్లబ్‌లో ఉండాలంటే....

# కొంత మార్గదర్శనం ... మరికొంత కాన్సెప్ట్..!


**పోటీ పరీక్షలు రాస్తే కొందరికే ఉద్యోగాలు వస్తాయి, ఎందుకు? అని మనం ప్రశ్నిద్దాం! జవాబు, ఉద్యోగాల సంఖ్య తక్కువ, పరిమితం కాబట్టి. మరి ఈ వ్యాఖ్యానం నిజమేనా? నేనంటోంది ఆ ఉద్యోగాలు పొందిన వారిలో మనమూ ఎందుకు లేము? ఉద్యోగాల సంఖ్య ఎక్కువా లేదా తక్కువ కాదు. విజేతల క్లబ్‌లో మనం ఎందుకు చేరడం లేదు? ఒకసారి ప్రశ్నించుకుందాం.**

మొన్నటికి మొన్న గ్రూప్-2 ప్రిలిమ్స్‌లో యాభై, అరవై మార్కులు సాధించి నెగిటివ్ మార్కుల మేనేజ్ మెంట్ లేక 20కి పడిపోయినవారు లక్షల్లో ఉన్నారు. ఎందుకిలా జరిగింది? ఈ విషయాన్ని మీరందరూ కొంచెం గట్టిగానే ఆలోచించాలి. ఆలోచన తర్వాత ఒక నిర్ణయానికి రావాలి. అనంతరం మళ్ళీ ఆ తప్పు చేయవద్దు.

పోటీ పరీక్షలకి ప్రిపేర్ అయ్యేవారికి ఓర్పు, సహనం, ఆలోచన, విశ్లేషణ ఉండాలి. దుందుడుకు స్వభావం నప్పదు. రేపటిరోజున జాబ్‌లో వందల వేల మందితో మమేకం అయి జాబ్ చేయాలి. "అమ్మయ్య. నాకు జాబ్ వచ్చింది, ఇక చాలులే, నా వరకు నాకు ఓకే, బాగానే ఉంది." అని అనుకోవడానికి లేదు. ప్రభుత్వం తరుఫున లక్షల మందికి జవాబుదారీ కావాలి. విసుక్కోకూడదు. తూలనాడకూడదు. జవాబుదారీగా ప్రభుత్వానికి కూడా ఉండాలి.

ఈ పరంపరలో ముందుగా మెయిన్స్‌లో భాగంగా సబ్జెక్టుల ప్రిపరేషన్ ఎలా ఉండాలి? అన్న అంశంలో భాగంగా 'ఆంధ్రుల చరిత్ర-సంస్కృతి' గురించి ఒక మంచి కాన్సెప్ట్ చెప్పుకుందాం! ఈ వారం మన కాన్సెప్ట్ 'శాతవాహనులు-బ్రాహ్మణులు' అన్నది. గత పోటీ పరీక్షల్లో శాతవాహనులు ఏ కులస్తులు అని అడిగారు. కనుక మొదటిగా కులాలు పుట్టింది, పుట్టించింది శాతవాహనులే కావడం విశేషం. ఇక్కడ కులం వేరు, వర్ణం వేరు. మనువు సృష్టించిన వర్ణవ్యవస్థలో బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు అని నాలుగు వర్ణాలుఉన్నాయి. ఇందులో శాతవాహనులు బ్రాహ్మణులు అని చెప్పబడింది. దీనికనుగుణంగానే శాతవాహన రాజులు పురాణాలు రాయించి, తమ స్థాయిని సమర్థించుకున్నారు. కనుకనే మత్స్యపురాణం శాతవాహన రాజులని 30 మందిగా పేర్కొంది.

ఇక్కడ మనకి మరో సమస్య వస్తుంది. శాతవాహనులు బ్రాహ్మణులు కదా? మరి క్షత్రియులలాగ పరిపాలన చేసారేమిటి? అలానే ఆంధ్రా, తెలంగాణా, మహారాష్ట్ర, కర్నాటకలను క్షత్రియులు కాక బ్రాహ్మణులయిన శాతవాహనులు పాలించడం ఏమిటి? బ్రాహ్మణులు క్షత్రియులకి రాజగురువులుగా, మంత్రులుగా, అంతరంగిక సలహా దారులుగా ఉండాలి గాని ఆంధ్రాని 450 సంవత్సరాలు పాలించడం ఏమిటి? అంటే, ఆంధ్రాలో ఆ సమయానికి క్షత్రియ వ్యవస్థ వర్ణ వ్యవస్థ ప్రభావం అంతగా లేదు. పాలించుకోవడానికి కావలసినన్ని సహజ వనరులున్నాయి. కనుక బ్రాహ్మణులైన శాతవాహనులు పరిపాలనా బాధ్యతను చేపట్టి విజయవంతంగా



పాలించారు.

అలానే ఇనుము వాడకం వల్ల అనేక ప్రదేశాలు పంట పొలాలుగా మార్చబడినాయి. హాలికలు అనే వారి నాగళ్ళ వ్యవసాయ క్షేత్రాలను సీత క్షేత్రాలుగా (పచ్చని పంటల పొలాలు) మార్చేసాయి. దీనిద్వారా వ్యవసాయం చేసిన శూద్ర వర్ణాల వారి ఆర్థికత పెరిగింది. కనుక పైనున్న పాలకులను ప్రశ్నించడం ప్రారంభించారు. కనుక వీరి వద్ద కల ఆర్థిక మిగులును పన్నుల రూపేణా లాగాలని రకరకాల పన్నులు ప్రవేశపెట్టారు. ఇలా శాతవాహన కాలానికి భాగ, బలి, హిరణ్య, తుల్యమేయ, కారుకర గా పన్నుల వ్యవస్థ పరిణమించింది.

ఇక శాతవాహనులు బ్రాహ్మణులు కనుక వారి పాలనలో ప్రధానవిధి వర్ణాశ్రమ ధర్మ రక్షణ మరియు వైదిక మత పునరుద్దరణ. దుష్టులను శిక్షించాలన్నది నిజమే, అది జరిగింది. కానీ వీరి ప్రథమ ప్రాధాన్యం మాత్రం వర్ణ సంకరం కాకుండా కాపాడుకోవడం. కనుకనే గౌతమీపుత్ర శాతకర్ణికి 'ఏకబ్రాహ్మణ' అనే బిరుదు ఉంది. తమ వర్ణాన్ని కాపాడుకోవటానికే గౌతమీపుత్ర శాతకర్ణి శకులతో 18సంవత్సరాలు యుద్ధం చేసి నహపాణుని ఓడించడం జరిగింది. అంతేకాదు, క్షత్రియ దర్పమాన మర్దన బిరుదు పొందడం జరిగింది. అంటే తాను బ్రాహ్మణుడు కనుక క్షత్రియులైన శకుల దర్పాన్ని, మదాన్ని అణిచినవాడని అర్థం.

శాతవాహన రాజులు యజ్ఞాలు చేయడం కూడా వారి బ్రాహ్మణత్వానికి నిదర్శనం. రెండో శాతకర్ణి చేసిన యజ్ఞాలు మరియు ఒక రాజు యజ్ఞశ్రీ శాతకర్ణి అయితే యజ్ఞాలు చేసి చేసి యజ్ఞశ్రీ బిరుదు పొందడం కూడా శాతవాహనుల బ్రాహ్మణాభిమానానికి నిదర్శనం. మనకి పోటీ పరీక్షల్లో శాతవాహనులు ఏ మతస్థులు? అని అడిగితే వైదికం అని ఆన్సర్ చేయాలి. వైదిక మతస్థుల లక్షణాలు అడిగినపుడు యజ్ఞాలు చేయడం, పురాణాలు రాయించడం, వర్ణాశ్రమ ధర్మాలు కాపాడడం, వైదికధర్మ ప్రతిష్ఠాపన అని బిరుదులు పొందడం, తిథివార నక్షత్రాదులను బట్టి పాలించడం ఇవన్నీయూ వైదికం లక్షణాలే.

శాతవాహనులు బ్రాహ్మణులు మరియు వైదిక మతస్థులు. కానీ పరమత అసహనపరులు కాదు. నాటి కాలంనాటి జైనం, బౌద్ధాలకి సముచిత ఆదరణ కల్పించారు. మీకో విషయం తెలుసా? శాతవాహనులు తొలుత జైన మతస్థులు. ఇంకో విషయం తెలుసా? శాతవాహనరాణులు బౌద్ధ మతాన్ని పాటించారు. ఇంకా వివిధ వృత్తి సంఘాల వారు వ్యవసాయదారులు, చేతి వృత్తుల వారు కూడా బౌద్ధ మతాన్ని అవలంబించారు. పరమత సహనం శాతవాహనుల ప్రథమ లక్షణం. శాతవాహన రాజులు సైతం బ్రాహ్మణులైనా, వైదిక మతస్థులయినా, రెండో శాతకర్ణి సాంచి బౌద్ధ స్థూపానికి దక్షిణ తోరణం నిర్మించాడు. అలానే గౌతమీపుత్ర శాతకర్ణి కుమారుడు వాశిష్టపుత్ర ద్వితీయ పులోమావి అమరావతి బౌద్ధ స్థూపానికి నగిషీలు చెక్కించి అలంకరణలు పేర్చి పునరుద్దరణ చేసాడు. ఇక యజ్ఞశ్రీ శాతకర్ణి పక్కా యజ్ఞాలు చేసి వైదిక మతాభిమానిగా మనకు కనిపించినప్పటికినీ తాను మహాయాన బౌద్ధ ఆచార్య నాగార్జునుడికి నాగార్జున కొండ వద్ద పారావత విహారాన్ని నిర్మించాడు. ఇక్కడున్న నాగార్జునుడు అనేక బౌద్ధ గ్రంథాలను సంస్కృతంలో రాసాడు. ఇండియన్ ఐన్‌స్టీన్ బిరుదు పొందాడు. దక్షిణాదిన రాయబడిన మొదటి రాజనీతి గ్రంథం సుహృల్లేఖను కూడా నాగార్జునుడే రాసాడు.

ఇంతవరకు మనం చెప్పుకున్నదాని సారాంశం ఏమంటే శాతవాహనులు బ్రాహ్మణులు. కనుక వారి పాలనలో మనకు లభించే బ్రాహ్మణ ప్రభావిత అంశాలు ఏవో గమనించాలి. అంతేకాదు, శాతవాహనులు బ్రాహ్మణులు అని చెప్పదానికి సమర్థించే అంశాలేవి? అని అడిగినపుడు పైన మనం చర్చించిన ప్రతి అంశం కూడా మీకు ఉపయోగపడేవే.

దీనిని గమనించాలి. ఇలా ప్రతి టాపిక్‌కి కాన్సెప్ట్ చదివితే ఇప్పటి ప్రశ్నా పత్రాలను సమర్ధవంతంగా ఎదుర్కొనవచ్చును.



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## గ్రూప్-2 మెయిన్స్ ఎ.పి. ప్రి హిస్టరీ

**1. ఆంధ్ర ఆది మానవుడు ఏ నది పరిసర ప్రాంతాల్లో నివసించాడు?**
ఎ. కృష్ణలోయ బి. గోదావరి లోయ
సి. తుంగభద్రాలోయ డి. కృష్ణగోదావరి లోయలు

**2. స్వాతంత్రానికి పూర్వం చరిత్ర పూర్వ యుగపు పురావస్తు ఆవిష్కరణలు చేసిన వారిలో ఎక్కువగా ఎవరున్నారు?**
ఎ. జియాలజిస్టులు బి. సివిల్ సర్వెంట్లు
సి. మిషనరీలు డి. పై వారందరూ

**3. ప్రీ హిస్టరీ పీరియడ్‌లో అత్యధిక ఆవిష్కరణలు జరిపిన మొదటి జియో ఆర్కియాలజిస్ట్ ఎవరు?**
ఎ. రాబర్ట్ బ్రూస్ ఫుటే బి. హెన్రీ ఫూటే
సి. బర్కిట్ డి. కమీ యాడే

**4. దిగువ పాత రాతి యుగానికి చెందిన ప్రధాన పనిముట్లు ఏవి?**
ఎ. చేతి గొడ్డలి బి. గులకరాళ్ళ పరికరాలు
సి. మాంసాన్ని కోసే సన్నని రాతి పరికరాలు
డి. పైవన్నీ

**5. ప్రాచీన ప్రీ హిస్టరీకి చెందిన ప్రధాన ఆధారం ఏది?**
ఎ.కృష్ణా లోయలో బయల్పడిన మానవుని అస్థిపంజరాలు
బి. త్రవ్వకాలలో బయల్పడిన బూడిద దిబ్బలు
సి. త్రవ్వకాల్లో బయల్పడిన శిలాజాలు
డి. కర్నూలు గుహల్లో ఆది మానవుడు గీసిన రాతి వర్ణ చిత్రాలు

**6. మధ్యరాతి యుగానికి చెందిన ఆదిమానవుడు పరికరాలు ఏవి?**
ఎ. రాతిపెచ్చులు బి. రాతి బ్లేడులు
సి. గులకరాళ్ళు డి. రాతిపెచ్చులు, బ్లేడులు

**7. మధ్యరాతి యుగానికి చెందిన ఆనవాళ్ళు ఏవి?**
ఎ. చిన్నరాతి పరికరాలు, మైక్రోలిత్స్
బి. గులకరాళ్ళు
సి. మధ్యస్థ పరిమాణ సాధనాలు
డి. రాతి కొడవళ్ళు

**8. మధ్యరాతి యుగానికి చెందిన పనిముట్లు ఆయుధాలను తయారీకి వాడిన రాయి ఏది?**
ఎ. క్వార్ట్జ్ బి. చెర్ట్
సి. జాస్పర్ డి. ఏ మరియు బి

**9. మెగాలిథిక్ పీరియడ్ నాటి రాళ్ళు అతి చిన్నవిగా మరియు తేజోవంతంగా ఉండటానికి కారణం ఏమిటి?**
ఎ. ఆదిమానవులులో పెరిగిన వివేకం
బి. అతనికి దొరికిన పరికరాలు
సి. సాంకేతికపరంగా అభివృద్ధి చెందాడు
డి. పైవేవీ కావు

**10. ఈ క్రింది వానిలో నవీన రాతియుగపు ముఖ్య ప్రదేశం ఏది?**
ఎ. బేతంచెర్ల బి. చేజర్ల
సి. నల్లచెర్ల డి. నాగార్జునకొండ

**11. అక్షనది తీరాన ఆంధ్రులు నివసించినట్టు మనకు తెలియజేసే ప్రధాన ఆధారం ఏది?**
ఎ. పురాణాలు బి. శ్రీమద్ రామాయణం
సి. ఉత్తర రామాయణం డి. బౌద్ధ సారస్వతం

**12. శ్రీరాముడు సీత సమేతంగా లక్ష్మణుడితో సహా దండ కారణ్యంలోని పంచవటి వద్దకు వనవాసానికి వచ్చారు. ఈ పంచవటి గోదావరి నదీ తీరాన శబరి నది ఒడ్డున ఉన్నది. ఇక్కడే భక్తశబరి తన యొక్క పండ్లను శ్రీరాముడికి సమర్పించుకున్నది భక్తి ప్రపత్తులతో. కాగా ఈ విషయం చెప్పిన సాహిత్యం ఏది?**
ఎ. వాల్మీకి రామాయణం
బి. వశిష్ట రామాయణం
సి. గోన బుద్ధారెడ్డి రాసిన రంగనాథ రామాయణం
డి. రామాయణ కల్పవృక్షం

**13. శాతవాహనుల కాలం నాటి పండితులు గుర్తించిన భాషలలో ఇది లేదు.?**
ఎ. ప్రాకృత భాష
బి. మహారాష్ట్ర ప్రాకృత భాష
సి. పైశాచిక ప్రాకృత భాష డి. అపభ్రంశ భాష

**14. నౌకా యానానికి సంబంధించిన నౌకలు ముద్రించి ఉన్న నాణెములను మొట్టమొదటగా ముదిరించిన శాతవాహన రాజు ఎవరు?**
ఎ. వాశిష్టిపుత్ర ద్వితీయ శాతకర్ణి
బి. యజ్ఞశ్రీ శాతకర్ణి సి. మొదటి కృష్ణ
డి. ఘటోత్కచుడు

**15. మహాయాన బౌద్ధానికి మొదటి ప్రచారకర్త అయిన ఆచార్య నాగార్జునుడికి నాగార్జున కొండ వద్ద పర్వతంపై పరవత విహారం నిర్మించి ఇచ్చిన శాతవాహన రాజు ఎవరు?**
ఎ. మూడవ పూలమావి
బి. శాతకర్ణి యజ్ఞశ్రీ సి. రెండవ పూలమావి
డి. రెండవ శాతకర్ణి

**16. మెగా లిథిక్ కల్చర్ లేదా బృహత్ శిలాయుగం కాలంనాటి నివాసాల నిర్మాణాలలో సరి కానిది గుర్తించండి?**
ఎ. ఒకే ప్రణాళికతో కూడిన అండాకారపు, వృత్తాకారపు, దీర్ఘచతురస్రాకారంలో నిర్మించిన ఇండ్లు.
బి. బంకమట్టితో నిర్మాణం చేసిన గోడలు కలిగిన ఇండ్లు
సి. బంకమన్నుతో అలికిన అంతస్తుల ఇండ్లు
డి. కలప స్తంభాల మద్ధతుతో గడ్డితో నేసిన పూరి కప్పులు తో కూడిన ఇండ్లు.

**జవాబులు :**
1)డి, 2)డి, 3)ఎ, 4)డి, 5)బి, 6)డి, 7)ఎ, 8)డి, 9)సి, 10)డి 11)ఎ, 12)ఎ, 13)డి, 14)ఎ, 15)బి 16)సి

# విభాగాల పనితీరు సంతృప్తికరం



మంగళగిరి, మేజర్ న్యూస్: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయాన్ని త్వరలో సందర్శించనున్న న్యాక్ పర్యటనకు సంబంధించి మాక్ కమిటీ సందర్శన సోమవారం జరిగింది.కమిటీ సభ్యులకు ఉపకుల పతి ఆచార్య పి. రాజశేఖర్ సాదర స్వాగతం పలికా రు. అనంతరం కమిటీ హాల్ లో విశ్వవిద్యాలయ స్థితిగతులపై గతం,నేడు,రేపు అనే అంశాలను క్రోడీకరిస్తూ ప్రజెంటేషన్ ఇచ్చారు. విశ్వవిద్యాల యం ప్రతి ఏడాది సాధిస్తున్న ప్రగతిని మాక్ కమిటీ సభ్యులకు వివరించారు.వర్సిటీ సాధించిన ర్యాం కులు, నూతన విభాగాల ఏర్పాటు,విద్యార్థుల హాజరు, కొత్త కోర్సుల ప్రారంభం,పరీక్షల నిర్వహణ ఫలితాలు వెల్లడి, ఉద్యోగాల కల్పన, మెగా జాబు మేళాలు నిర్వహణ,నైపుణ్యాభివృద్ధి శిక్షణ, పరిశోధనల మెరుగుకు అంతర్జాతీయ, జాతీ యస్థాయి సదస్సులు,వర్క్ షాపులు నిర్వహణ,క్రీడా సాంస్కృతిక రంగాల వృద్ధి,అధ్యాపకులు పరిశో ధనలో సాధించిన ప్రగతి, అధ్యాపకులకు ఇచ్చిన ఇంటెన్సివ్ ప్రాజెక్టులు,వర్సిటీ పలు స్వచ్ఛంద సంస్థల నుంచి ప్రముఖ కంపెనీల నుంచి చేసుకు న్న అవగాహన ఒప్పందాలు,అధ్యా పకులు సాధిం చిన అవార్డులు, రివార్డులు వంటి అంశాలను సవివరంగా వెల్లడించారు. ఈ వివరాలను పరిశీలించిన కమిటీ సభ్యులు విశ్వవిద్యాల యం ప్రగతి పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఐక్యూఎసి డైరెక్టర్ ప్రొపెసర్ సంధ్య కోల్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ గోపికృష్ణలు ఐక్యుఏసి నిర్వహ ణను వెల్లడించారు. అనంతరం దూరవిద్య కేంద్రా న్ని సందర్శించిన మాక్ కమిటీ సభ్యులు మాజీ విసి ఆచార్య కె. వియ్యన్న రావు, ప్రస్తుత వర్సిటీ రెక్టర్ ప్రొఫెసర్ పి. వరప్రసాద మూర్తి, పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఉదయ్ కుమార్‌ల బృందం దూరవిద్య కేంద్రాన్ని పరిశీలిం చారు. దూరవిద్య కేంద్రం అందిస్తున్న కోర్సులు , ఫీజుల వివరాలు, స్టడీ మెటీరియల్, పరీక్షలు నిర్వ హణ వంటి అంశాలను పరిశీలిం చారు. అనంత రం జర్నలిజం విభాగంలో విద్యార్థు లు రూపొంది స్తున్న సుహృ లేఖ పత్రికను పరిశీలించారు. ప్రతినెల పత్రిక వెలువడటం పట్ల విద్యార్థులకు ప్రాక్టికల్ జర్నలిజంపై ఆసక్తి ఎంత మేర ఉందో ఈ పత్రికను చూస్తే అర్థమవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. విభాగంలో ఉన్న కమ్యూనిటీ రేడియో పనితీరును పరిశీలించారు. రేడియో సేవలను దూరవిద్య కోర్సులకు అనుసం ధానం చేయాలని సలహా ఇచ్చారు. రేడియో ద్వారా ఎన్ని కిలోమీటర్ల ఫ్రీక్వెన్సీ ఉంటుందో విభాగాధిపతి డాక్టర్ జి. అనితను అడిగి తెలుసుకున్నారు . విద్యార్థులకు అందించే సేవలను రేడియో ద్వారా అందించే వీలును పరిశీలించాలని సూచించారు. అనంతరం ఎంబీఏ హాస్పిటల్ ఇంటర్నేషనల్ బిజినెస్ విభాగానికి వెళ్లి అక్కడ అధ్యాపకులతో మాట్లాడారు. కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, సెమినార్ హాలు, క్లాస్ రూమ్ లను పరిశీలించారు. మరొక బృందంలో ఉన్న జేఎన్టీయూ కాకినాడ మాజీ విసి ప్రొఫెసర్ వివిఎస్ కుమార్, ఏఎన్యూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి. సిద్దయ్య, ఐక్యూఎసి అసిస్టెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ గోపికృష్ణ వర్సిటీలోని డాక్టర్ వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాలను, ఫార్మసీ కళాశాలను, ఆర్కిటెక్చర్ కళాశాలల సందర్శించారు. ఇంజనీ రింగ్ లో ఉన్న సివిల్, మెకానికల్, ఎన్ఐడి, త్రిబుల్ ఈ ఈ ఈ, సెంటర్ బ్లాక్ లను పరిశీలించి అక్కడ ల్యాబ్లను, మౌలిక వసతులను, లైబ్రరీలను పరిశీలించారు. మరొక బృందంలో ఉన్న యోగివే మన విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సర్ ప్రొఫె సర్ ఏ. రామచంద్రారెడ్డి, వర్సిటీ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే. గంగాధర్ రావు, యూజీ పరీక్షల కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సంధ్య కోల్ లు లైఫ్ సైన్సెస్ కోర్సులను, ఆ విభాగాలను సందర్శించి అక్కడ అధ్యాపకులు సాధించిన ప్రగతి, పరిశోధన లు, నూతన అంశాల పరిశీలన, లైబ్రరీ లు, ల్యాబ్లు, స్మార్ట్ క్లాస్ రూమ్ లు, విద్యార్థుల తరగతి గదులు, మౌలిక సదుపాయాలు ను పరిశీలించారు. మూడు బృందాలు పరిశీలన అనంతరం విశ్వవిద్యా ల ప్రగతి సంతృప్తికరంగా ఉన్నట్లు ప్రాథమిక అంచనాకు వచ్చినట్లు తెలిసింది.అలాగే కొన్ని విభాగాల సందర్శనలో పలు సూచనలు చేశారు.

# సిట్ పత్రాలపై విచారణ జరపాలి : జీవి



వినుకొండ మేజర్ న్యూస్: వైసీపీ ప్రభుత్వం మారుతుంది అన్న భయంతో సిట్ అధికారులు ముఖ్యమైన దస్త్రాలను తగలబెట్టడంపై విచారణ జరిపి సంబంధిత అధికారిపై రఘురామిరెడ్డి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని పలనాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జీవీ ఆంజనే యులు అన్నారు. పట్టణంలోని తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హెరిటేజ్ మీద అనేక పత్రాలు సేకరించి వాటిని ఆధారంగా చేసుకుని మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు మాజీ మంత్రి లోకేసులపై అనేక ఇబ్బందులు పెట్టి వాటికి సంబంధించిన ముఖ్యమైన పత్రాలను కాల్చివే తపై ఆంతర్యమేమిటో అధికారు లు అన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో జరిగిన చం ద్రబాబు నాయుడు సభకు వచ్చిన జన సందోహాన్ని చూసి ఓర్వలేని మాజీ ఎమ్మెల్యే శంకర్రావు తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై దాడులు చేయించి పగలగొ ట్టించడం తగలబెట్టడం వంటి కార్యక్రమాలు చేశాడని ఆయనపై ఆయన అనుచరులు తీరును గమనించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని ఎస్పీకి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశామని అయితే నిజ నిజాలు చేర్చి కేసు నమోదు చేస్తామని ఎస్పీ హామీ ఇచ్చారని తెలిపిన ఆయన ఎస్పీపై నమ్మకం ఉందని తప్పక చర్యలు చేపడతారని సూచించారు. ఇసుక బకాసురుడు శంకర్రావుకు టికెట్ ఇవ్వల ేదన్న అక్కసుతో టిడిపిలో చంద్రబాబు నాయుడు వద్దకు వచ్చి మధ్య వ్యక్తుల ద్వారా తనకు గాని తన భార్యకు గాని టికెట్ ఇవ్వాలని కాలభైరానికి వచ్చిన శంకర్రావు నేడు చంద్రబాబు నాయుడుని విమర్శించే స్థాయికి దిగజారాడని తెలిపారు. ఇవన్నీ గమనిస్తున్న ప్రజలు వైసిపి కి శంకర్రావుకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని తెలిపారు. మాట్లాడుతూ ముఖ్యమంత్రి రోడ్ షోలో కనీసం మా అభ్యర్థులకు ఓటేయండి అని కూడా అడగలేని స్థితిలో ఉన్నారని సోమవారాన్ని బ్లాక్ డేగా ప్రకటించాల్సిందిగా ఆయన కోరారు. ఒకవేళ మాట్లాడాల్సి వస్తే అతను ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చలేకపోయానని విషయాన్ని చెప్పాల్సి వస్తుందన్న భయంతో కనీసం నోరు కూడా మెదపకుండా వెళ్లే పరిస్థితి వచ్చిందని దుయ్యబ ట్టారు. నియోజకవర్గంలో చేసిన ఒక పనినైన చేసుంటే చెప్పుకోవచ్చునని అబద్దాల ముఖ్యమంత్రి వినుకొండ వచ్చి వెళ్లడం తప్ప ఒరిగిందేమీ లేదని తెలిపారు. బొల్లా బ్రహ్మనాయుడు అసమర్థత వల్ల సీఎం జగన్ వినుకొండలో ఒక్క మాట కూడా మాట్లాడకుండా వెళ్లాల్సి వచ్చిందని ఓడించి రోజులు దగ్గరపడ్డాయని ప్రజలు మంచి గుణపాఠం చెబుతారని సూచించారు కార్యక్రమంలో పలమ సాలా దాసయ్య దాసరి కోటేశ్వరరావు గుడివాడ చిన్న గురునాథం,, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# దారి పొడుగున జగన్ కు జేజేలు



వినుకొండ మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న మేమంతా సిద్ధం బస్సు యాత్ర విశేష జనవాహినితో విజయ వంతమైంది. వినుకొండ మండలం అడ్డరోడ్డు వద్ద వేల మంది జనసందోహం ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి ఘనస్వాగతం పలికారు. రోడ్డుకు ఇరువైపులా భారీ స్థాయిలో జనాలు గుమికూడారు. అదే సమయంలో ఒక వ్యక్తికి ప్రమాదం జరగడంతో ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పోలీస్ సిబ్బంది మధ్యలో నుంచే 108 వాహనానికి దారి ఇచ్చారు. అలాగే ప్రమాదానికి గురైన వ్యక్తిని మళ్లీ తీసుకెళ్లేందుకు లైన్ క్లియర్ చేయడంతో అక్కడ ఉన్న ప్రజలు ఒక్కసారిగా జగన్మోహన్రెడ్డికి జేజేలు చెప్పారు. మధ్యాహ్నం చీకటీగలపాలెం అడ్డరోడ్డు వద్ద భోజన విరామం తరువాత ప్రారంభమైన సిద్ధం బస్సు యాత్ర చీకటీగలపాలెం నుంచి విను కొండ చెక్పోస్టు వద్ద జనాలు జగన్మోహన్ రెడ్డి కి ఘనస్వాగతం పలికారు. ముఖ్యమంత్రి జగన్మోహ న్రెడ్డి బస్సు టాప్ పైకెక్కి ప్రజలకు అభివాదం చేస్తుంటే రోడ్లన్నీ జగన్ అన్న జై జై జగన్ నినాదాలతో మార్మోగాయి. అనంతరం చెక్పోస్టు మరియు శివయ్య స్తూపం సెంటర్లో ముఖ్యమంత్రి జగన్మో హన్రెడ్డికి గజమాల వేశారు. రోడ్ షోలో వినుకొండ నుండి గంట వారి పాలెం బస్సు యాత్రకు బయలుదేరి వెళ్లారు అనంతరం బస్సుపైన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్కుమార్ యాదవ్ ఆయన వెంట ఉండి ప్రజలకు అభివాదం చేశారు.

# తెలుగుదేశం పార్టీతోనే ముస్లింలకు గౌరవం!



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : సోమవారం గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని బి కన్వెన్షన్ హాల్లో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్, ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 15 వేల మందికి ముస్లిం సోదరులకు ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందులో పార్టీ నాయకులు, ముస్లిం మైనారిటీ సోదరులతో కలిసి ప్రార్థనలు చేసివారికి ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసిర్ లు స్వయంగా దగ్గరుండి ముస్లిం సోదరులకు భోజనాలు వడ్డించి అనంతరం ఇఫ్తార్ స్వీకరించారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడు తూ ముస్లింలకు తగిన గౌరవించింది తెలుగుదేశం పార్టీ హయాంలోనే. పేదరికంలో ఉన్న ముస్లింలకు గుర్తింపు ఇచ్చినది తెలుగుదేశం పార్టీ. ఆర్థికంగా వెనుకబడిన మైనారిటీలను ఆదుకోవడం కోసం మొట్టమొదటిసారి బడ్జెట్ కేటాయించి మైనార్టీ కార్పొరేషన్ ద్వారా వారికి తోడుగా నిలిచింది తెలుగుదేశం పార్టీ. మైనారిటీ పిల్లలకు ఉన్నత చదువులు చదువుకునేందుకు విదేశీ విద్యను ప్రవేశపెట్టి మైనార్టీ పిల్లలు కూడా విదేశాల్లో చదువుకుని స్థిరపడేల అనుచిత స్థానాన్ని కల్పించింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం. మైనార్టీల కోసం హజ్ హౌస్ కట్టించింది, మసీదు మరమ్మత్తులకు, ఖబర స్థాన్ ఏర్పాటు, షాది ఖానాల నిర్మాణానికి బడ్జెట్ కేటాయించి ముస్లింల అభివృద్ధికి తోడ్పడింది తెలుగుదేశం ప్రభుత్వం, అలాగే మైనారిటీ ఆడపిల్లల పెళ్లి పేద ముస్లిం మైనారిటీ కుటుంబానికి భారం కాకుండా దుల్హన్ పథకం కింద 50 వేలను అందించింది టిడిపి ప్రభుత్వం నేటి ప్రభుత్వంలో ఆడపిల్లలు పెళ్లికి దుల్హన్ పథకం తీసేసి మళ్లీ పేద మైనారిటీ కుటుంబాలకు భారాన్ని మిగిల్చింది వైసీపీ ప్రభుత్వం. మౌజనులకు ఇమాములకు గౌరవ వేతనం ఇచ్చి వారికి తోడుగా నిలిచాము. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో 10 లక్షల ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందించి వారి కుటుంబాల్లో ఆనందం నింపింది మన చంద్రన్న ప్రభుత్వం. ఆ విధంగా టిడిపి ప్రభుత్వంలో ముస్లింల మైనార్టీల కోసం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేశారు. ఐదేళ్ల వైసిపి పాలనలో వైసిపి ముస్లింలకు అందాల్సిన పథకాలను రద్దుచేసి మైనార్టీ కార్పొరేషన్ ని శాశ్వతంగా మూతపడేలా చేసింది. రాష్ట్రానికి మంచి రోజులు రావాలంటే మళ్లీ చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిని చేసుకోవాలి. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులైన తమను గెలిపించి మైనారిటీల అభ్యు న్నతకు తోడ్పడాలన్నారు. ఈ పవిత్ర రంజాన్ మాసంలో రాజ్యాధికా పరిపాల నను పారుదొలి చంద్రన్న సంక్షేమ పరిపాలన రావాలని ఆ భగవంతున్ని ప్రతి ఒక్కరూ ప్రార్థించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్, జనసేన తూర్పు నియోజకవర్గం అధ్యక్షులు నేరెళ్ల సురేష్, రాయ పాటి శ్రీనివాస్, నిమ్మల శేషయ్య, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, బిజెపి నాయకులు శనక్కాయల ఉమా శంకర్,టిడిపి నాయకులు సయ్యద్ ముజీబ్, టిడిపి కార్య నిర్వాహ కార్యదర్శి చిట్టాబత్తిన చిట్టిబాబు,సిమ్స్ అధినేత భరత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సుఖ సంతోషాలతో రంజాన్ జరుపుకోవాలి



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని ముస్లిం యూత్ ఆధ్వర్యంలో రెహమాన్యా మసీద్ వద్ద ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఎంతో పవిత్రంగా ఉండే ఈ రంజాన్ మాసం ప్రతి ముస్లిం ఇంట్లో వెలుగులు నింపాలని ఆ అల్లా దయ ప్రతి ముస్లిం మైనార్టీ కుటుంబాల పైన ఉండాలని అన్నారు. బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ అందరూ ఎక్కువ శాతం కలిసి మెలిసి ఉంటారని ఈ పవిత్ర రంజాన్ మాసంలో ఎంతో నిష్టగా ఉపవాసాలు ఉంటూ ఆ అల్లా దయ కోసం ఎదురు చూస్తూ ఉంటారని కచ్చితంగా ఆ అల్లా దయ ప్రతి ముస్లిం కుటుంబం పై ఉండాలని అల్లాకు దువ్వ చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కుర్రి శివారెడ్డి యాగంటి మల్లికార్జున రావు ఎనుముల కేశవరెడ్డి పఠాన్ బాబు ఖాన్ మైన నాగూర్ భాష మస్తాన్ సమీర్ జబ్బర్ సుభాని కరిముల్లా ముస్లిం సమాజం పాల్గొంది.